


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 40 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 17 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

## మోదీ సర్కార్ గుడ్ న్యూస్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** దేశంలో రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, జార్ఖండ్‌ల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. ఫలితంగా ఈ రెండు **మిగతా 2లో..**

### కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌కు
## తప్పిన ప్రమాదం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్ కు త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వాతావరణం సహకరించక పోవడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ కావాల్సి వచ్చింది. బుధవారం మధ్యాహ్నం **మిగతా 2లో..**

## ఆగని ఇజ్రాయెల్ దాడులు



**ఇజ్రాయెల్ :** లెబనాన్‌లో హెజ్‌బొల్లా మిలిటెంట్ల స్థావరాలు, ముఖ్య నేతలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులను కొనసాగిస్తోంది. వైమానిక దాడులపై అమెరికా అభ్యంతరం తెలిపినప్పటికీ.. ఇజ్రాయెల్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఆరు రోజుల తర్వాత **మిగతా 2లో..**

# ఏపీలో మందుబాబులకు రేట్ల కిక్కు !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం నుంచి నూతన మద్యం పాలసీ అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే! ఈ మేరకు సోమవారం లాటరీల్లో కేటాయించిన షాపుల్లో అమ్మకాలు మొదలయ్యాయి. కొత్త సరుకులో వైన్ షాపులు కళకళలాడిపోతున్నాయని అంటున్నారు. ఈ సమయంలో ఏపీలో నూతన మద్యం విధానం **మిగతా 2లో..**

## ఓటుకు నోటు కేసు తేలదా?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఓటుకు నోటు కేసు ఉన్నన్ని రోజులూ ఇద్దరు సీఎంలు ఏమీ చేయలేరా ? అయితే ఓటుకు నోటు కేసు వ్యవహారం అప్పట్లో కొంత చల్లారింది అనుకున్న అది ఇంకా అలాగే కొనసాగుతూనే ఉంది. ఎప్పటి ఓటుకు నోటు కేసు. అలా కాలాన్ని పెంచుకుని మరీ ముందుకు పాములా సాగుతూ వస్తోంది. 2015 జూన్ నెలలో జరిగిన వ్యవహారం అది. అప్పటికి ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ లో నాటి ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం తన పార్టీలో ఆనాడు కీలకంగా ఉన్న రేవంత్ రెడ్డిని ప్రయోగించారు అన్నది ఈ కేసు వెనుక ఫ్లాష్ బ్యాక్. అయితే ఓటుకు నోటు కేసు వ్యవహారం అప్పట్లో కొంత చల్లారింది అనుకున్న అది ఇంకా అలాగే కొనసాగుతూనే ఉంది. బ్రీఫ్డ్ మీ అన్న గొంతుక చంద్రబాబుదే అని వైసీపీ నేతలు ఆరోపించారు. దీని మీద వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి సుప్రీం కోర్టు దాకా వెళ్ళి బాబు పేరు చేర్చాలని కోరినా ఫలితం లేకపోయింది. అయితే ఈ కేసులో తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి మాత్రం విచారణను **మిగతా 2లో..**

## సమయం ఆసన్నమైంది

### జగన్‌ను "మెమో"తో తగులుకున్న లోకేష్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఇప్పుడు ఎవరి హయాంలో ఎవరు ఎక్కువ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారనే విషయంపై రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ప్రజాధనం నువ్వు ఎక్కువ పాడుచేశావంటే.. ఆ విషయంలో నువ్వు పీజీ చేశావంటూ మరొకరు ఫైరవుతున్నారు. ఇలా సాగుతున్న వ్యవహారంలో తాజాగా నారా లోకేష్ ఎంట్రీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓ ట్వీట్ చేశారు. అవును... ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు ఎవరి **మిగతా 2లో..**



### వేల కోట్లు అప్పులు చేసిన ఘనత జగన్‌ది

4

# జమిలితో వైసీపీకి టఫ్ జాబ్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ ఎన్నికలు ఎపుడు వచ్చినా అధికారంలోకి వస్తామని చెబుతోంది. కానీ గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ చూస్తే అలా అనిపించడం లేదు అని అంటున్నారు. ఏపీలో సామాజిక వర్గాల పరంగా చూసినా రాజకీయంగా చూసుకున్నా ఎన్నడూ లేని విధంగా టీడీపీ కూటమి అత్యంత బలంగా ఉంది. ఏపీలో రాజకీయాన్ని మలుపు తిప్పే కీలకమైన ప్రధానమైన సామాజిక వర్గాలన్నీ కూటమి వైపే ఉన్నాయి. ఏపీలో వైసీపీ ట్రెడిషనల్ ఓటు బ్యాంక్ 2024 ఎన్నికల్లో చాలా వరకూ చెదిరిపోయింది అన్నది ఫలితాలను బట్టి అర్థం అయింది అంటున్నారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీలు కూడా వైసీపీ వైపు పూర్తిగా చూడలేదు అని అంటున్నారు. ఆ వర్గాలు చూస్తే కనుక వైసీపీకి కచ్చితంగా ముప్పయి నుంచి నలభై స్థానాల దాకా వచ్చేవి అని గుర్తు చేస్తున్నారు. ఆ వర్గాలు టీడీపీ కూటమిని నమ్మాయని అదే సమయంలో కొంత కాంగ్రెస్ కూడా చీల్చిందని చెబుతున్నారు ఇక ఉన్నత వర్గాలు అగ్రవర్ణాలు బీజేపీ వైపు మళ్లారు. అలాగే కాపులు జనసేనతో ర్యాలీ అయితే కమ్మలు బీసీలు టీడీపీని అట్టిపెట్టుకొని ఉన్నారు. టీడీపీ కూటమిలో ఈ మూడు పార్టీలు ఉండడంతో సామాజిక సమీకరణల విషయంలో వైసీపీ వైపు కలసి వచ్చే ఇప్పట్లో ఆ వర్గాలు టర్న్ అయ్యేది ఉంటుందా అన్నది ఒక చర్చ. మరో వైపు చూస్తే చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ కూటమి సాగుతోంది. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీయే పాలన సాగుతోంది. ఈ ఇద్దరూ రాజకీయంగా కడు సమర్థులు. సరైన సమయం సందర్భం చూడకుండా జమిలి ఎన్నికలను వారు కోరుకోరు. జమిలి ఎన్నికలు వస్తే కనుక జాతీయ రాజకీయాలు ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. ఏపీలో కూటమికి అది ప్లస్ అవుతుంది అన్న లెక్కలు ఉన్నాయి. దానికి తోడు అంగబలం అర్థబలం అధికార బలం అన్నీ తోడై టీడీపీ కూటమి ముందుకు వస్తే గట్టిగా ఎదుర్కొనే సామర్థ్యం వైసీపీకి ఉందా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఓటమి తరువాత నాలుగైదు నెలలు గడచినా వైసీపీలో నిస్తేజం వెంటాడుతోంది. దాదాపుగా వంద నియోజకవర్గాలలో అభ్యర్థులను మార్చేసి కొత్త వారిని పెట్టారు. దాంతో పాతవారు అలిగి వెళ్ళిపోయారు కొందరు పార్టీని వీడారు. ఇక కొత్త వారు అయితే ఉన్నారో లేరో అన్నది తెలియడం లేదు. టోటల్ గా చూస్తే సీనియర్లు వేరే ఆలోచనలు చేస్తూంటే జూనియర్లు సైలెంట్ గా ఉంటున్నారు. ఈ రోజున ఏపీలో మొత్తం 175 సీట్లకు బలమైన అభ్యర్థులు వైసీపీకి ఉన్నారా **మిగతా 2లో..**

### జగన్
## పిట్ట పలుకులు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ అధినేత, విపక్ష నాయకుడు జగన్ పిట్ట పలుకులు పలుకుతున్నారు. తాను ఏ చెప్పాలన్నా.. ట్విట్టర్ ద్వారానే చెబుతున్నారు. విమర్శలు చేయాలన్నా.. సూచనలు **మిగతా 2లో..**

## అజ్ఞాతంలో షర్మిల




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అదేంటి? అనుకుంటున్నారా? కాంగ్రెస్ పీసీసీ చీఫ్ షర్మిల కనిపించకపోవడం ఏంటని భావిస్తున్నారా? అంటే.. ఔననే సమాధానం వినిపిస్తోంది. ఒక్కసారి గతంలోకి అంటే.. నెల రోజుల కిందటకు వెళ్తే.. షర్మిల చేసిన వ్యాఖ్యలు.. ఆమె పెట్టే ప్రస్ మీట్లకు ప్రాధాన్యం ఉండేది. ప్రధాన **మిగతా 2లో..**

## వానపల్లి పల్లాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రంగం సిద్ధం

### జిల్లా కలెక్టర్ అర్. మహేష్ కుమార్



అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ : అమలాపురం అక్టోబర్ 16: వానపల్లి పల్లాలమ్మ అమ్మవారి ఆలయ అభి వృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు ఇచ్చిన హామీ మేరకు నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యాచర ణ సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో దేవాదా య ధర్మాదాయ శాఖ అధికారులు, ఇంజనీర్లతో ఆలయ అభివృద్ధి ప్రతి పాదనలు అంచనాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు 23వ తేదీన రాష్ట్రవ్యాప్తం గా ఏకకాలంలో ఉపాధి హామీ పనుల గ్రామసభల నిర్వహణ సందర్భంగా కొత్తపేట మండలం వాన పల్లి గ్రామసభకు విచ్చేసి న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు శ్రీ పల్లాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారని తెలిపా రు. ఈ ఆలయ **మిగతా 2లో..**

## విచారణకు సజ్జల రావాల్సిందే !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో టీడీపీ కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడి ఘటన తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో నాడు దాడికి పాల్పడినవారిపై వరుసగా పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ సమయంలో సజ్జలకు నోటీసులు పంపారు పోలీసులు! అవును... వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డికి మంగళగిరి రూరల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇందులో భాగంగా... టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. గురువారం (అక్టోబరు 17) ఉదయం 10:30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

# మోదీ సర్కార్ గుడ్ న్యూస్

చోట్లా రాజకీయ వేడి రాజుకుంది. ఎన్నికల్లో గెలుపోటములపై వ్యూహ, ప్రతివ్యూహాలను రచించుకుంటోన్నాయి అన్ని పార్టీలు. మహారాష్ట్రలో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి, జార?ండ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి భారతీయ జనతా పార్టీ కసరత్తు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా రైతాంగంపై భారీగా వరాలను కురిపించింది. ప్రత్యేకించి- మహారాష్ట్రను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు కనిపిస్తోంది. వివిధ రకాల పంటలకు కనీస మద్దతు ధరను భారీగా పెంచింది కేంద్ర ప్రభుత్వం. మొత్తం ఆరు రకాల పంటలకు దీన్ని వర్తింపజేసింది. 2025- 2026 సంవత్సరంలో రబీ సీజన్‌కు దీన్ని వర్తింపజేసింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఏర్పాటైన కేంద్ర మంత్రివర్గం దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై ఆమోదం తెలిపింది. ఆరు రకాల పంటలు- గోధుమలు, బార్లీ, పప్పు ధాన్యాలు (ఛనా), మసూరి పప్పు (లెంటిల్), ఆవాలు, కుసుమ కనీస మద్దతు ధరను పెంచింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో గోధుమల కనీస మద్దతు ధర రూ. 2,275 నుంచి 5,425 రూపాయలకు పెరిగింది. 150 రూపాయల మేర ఎంఎస్‌పీ పెరిగినట్టయింది. బార్లీ- రూ. 1,850 నుంచి 1,980 రూపాయలు (రూ.130 పెంపు) పప్పు ధాన్యాలు- రూ. 5,440 నుంచి 5,650 రూపాయలు (రూ.210 పెంపు), మసూరి పప్పు- రూ. 6,425 నుంచి 6,700 రూపాయలు (రూ.275 పెంపు), ఆవాలు- రూ. 5,650 నుంచి 5,950 రూపాయలు (రూ. 300 పెంపు), కుసుమలు- రూ. 5,800 నుంచి 5,940 రూపాయల (రూ. 140 పెంపు)కు కనీస గిట్టుబాటు ధర పెరిగింది. ఈ ఆరు రకాల పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను పెంచాల్సిన అవసరం ఉందని అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ కమిషన్ సిఫారసు చేసింది. ఈ సిఫారసులపై కేంద్ర మంత్రివర్గం చర్చించింది. అనంతరం వాటిని యధాతథంగా ఆమోదించింది. అలాగే- వ్యవసాయానికి సంబంధించి ఈ కమిషన్ ఇచ్చిన ఇతర సిఫారసులను కూడా ఆమోదించినట్లు కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

## తప్పిన ప్రమాదం

ఒంటి గంట సమయంలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ముందుకు వెళ్లలేకపోయింది. అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి రావడంతో ఉత్తరాఖండ్ లోని పితోరాగర్ ప్రాంతంలోని రాలామ్ అనే గ్రామంలోని పొలాల్లో హెలికాప్టర్ ల్యాండ్ అయింది. దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నార. ఈ హెలికాప్టర్ లో రాజీవ్ కుమార్ తో పాటు మరో ఇద్దరు అధికారులు ఉన్నారు. హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్ తర్వాత పితోరాగర్ జిల్లా మేజిస్ట్రేట్ రాజీవ్ కుమార్ తో మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ సురక్షితంగా ఉన్నారని, ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని పితోరాగర్ జిల్లా మేజిస్ట్రేట్ ప్రకటించారు. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఉత్తరాఖండ్ లోని ఆది కైలాష్ ప్రాంతంలో పర్యటించేందుకు హెలికాప్టర్ లో వెళ్తున్నారు. కాగా మంగళవారం రాజీవ్ కుమార్ మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. "%ఎఱతీఖశ్రీ ఎఱఎవశీ%: హెలికాప్టర్ కు తాడుకట్టి తీసుకెళ్తున్న మరో ఛాపర్-మధ్యలో తెగిపోయిన తాడు..!" జార?ండ్ లోని 81 స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దఫాలో అక్టోబర్ 18న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. అక్టోబర్ 25 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. అక్టోబర్ 28న నామినేషన్ల స్క్రూటీని ఉంటుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. అక్టోబర్ 30న నామినేషన్ల విత్ డ్రాకు అవకాశం ఇచ్చారు. నవంబర్ 13న తొలి దశ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. రెండో దశకు సంబంధించి అక్టోబర్ 22న నోటిఫికేషన్ వస్తుంది. అక్టోబర్ 29 నుంచి నామినేషన్లు వేసేందుకు అవకాశం ఇస్తారు. అక్టోబర్ 30న నామినేషన్ల స్క్రూటీని ఉండగా.. నవంబర్ 1 వరకు నామినేషన్లు విత్ డ్రా చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారు. నవంబర్ 20న రెండో దశ పోలింగ్ జరగనుండగా.. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 23న వెల్లడించనున్నారు. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 22 నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. అక్టోబర్ 29 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతోంది. అక్టోబర్ 30న నామినేషన్ల స్క్రూటీ పూర్తి చేయనున్నారు. నామినేషన్ విత్ డ్రాకు నవంబర్ 4 తేదీ వరకు సమయం ఉంది. నవంబర్ 20న పోలింగ్ నిర్వహించి.. నవంబర్ 23న ఫలితాలు వెల్లడిస్తారు.

## ఆగని ఇజ్రాయెల్ దాడులు

బీరూట్ లోని దక్షిణ ప్రాంతంతోపాటు ఇతర ప్రదేశాల్లో బుధవారం భారీ ఎత్తున వైమానిక దాడులు జరిపింది. బీరూట్‌లో నివాస భవనం కింద ఉన్న హెజ్బొల్లా ఆయుధ గోదాంపై దాడి చేసినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఆప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ మిలిటరీ ఎక్స్‌లో హెచ్చరిక పోస్టు చేసిన గంట తర్వాత మొదటి దాడి జరిగింది. అనంతరం మరో రెండు దాడులు జరిపింది. కాగా, నబతిహ్ మున్సిపాలిటీ భవనంపై జరిగిన దాడిలో మేయర్ సహా 20 మంది మృతి చెందారు. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనే అంశంపై సమావేశం జరుగుతుండగా ఐడీఎఫ్ దాడి చేసినట్లు ప్రత్యక్షసాక్షులు చెప్పారు. భవనాల శిథిలాల నుంచి మృతదేహాలను వెలికితీసినట్లు తెలిపారు. కాగా, బీరుట్‌పై దాడులు తగ్గుతాయని అమెరికా హామీ ఇచ్చిన తర్వాత కూడా ఇజ్రాయెల్ దాడులు ఆపడటం లేదని లెబనాన్ తాత్కాలిక ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. నబతిహ్ నగరంతోపాటు పరిసర ప్రాంతాల్లో 30 నిమిషాల వ్యవధిలో 11 దాడులు జరిగినట్లు గవర్నర్ వెల్లడించారు. ఇక, మంగళవారం లెబనాన్ దక్షిణ ప్రాంతంలోని కానా పట్టణంలో జరిగిన దాడుల్లో మృతుల సంఖ్య 15కు పెరిగింది. మరోవైపు, తమ భూభాగంపై 90 రాకెట్లతో హెజ్బొల్లా దాడులు చేసినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. లెబనాన్ దక్షిణ ప్రాంతంలోని కానా పట్టణంలో జరిగిన దాడుల్లో మృతుల సంఖ్య 15కు పెరిగినట్లు లెబనాన్ అధికారులు తెలిపారు. భవనాల శిథిలాల కింద నుంచి 15 మృతదేహాలు బయటకు తీసినట్లు చెప్పారు. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. తమ భూభాగంపై 90రాకెట్లతో హెజ్‌బొల్లా దాడులు చేసినట్లు ప్రకటించింది. ఈ దాడులు ఏ ప్రాంతంపై జరిగాయనేది వెల్లడించలేదు. ఇటీవల లెబనాన్‌లోని అపార్ట్‌మెంటుపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో 12 మంది మహిళలు, ఇద్దరు చిన్నారులు సహా 22 మంది చనిపోయారు. ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సంస్థ స్వతంత్ర విచారణకు ఆదేశించింది. అయితే, హెజ్బొల్లా, హమాస్ అంతమే లక్ష్యంగా దాడులు కొనసాగిస్తామని ఇజ్రాయెల్ ప్రకటిస్తోంది.

## ఏపీలో మందుబాబులకు

ద్వారా ఓపెన్ అయిన షాపుల్లో లిక్కర్ ధరలు ఏ విధంగా ఉన్నాయనేది ఆసక్తిగా మారింది. అవును... ఏపీలో బుధవారం ప్రైవేటు వైన్ షాపుల్లో రకరకాల పాత బ్రాండ్ల మధ్య బాటిళ్లు మెరవడం ప్రారంభించాయని మందుబాబులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ సమయంలో... గత ప్రభుత్వ హయాంలో ధరలకూ.. ఇప్పటి ధరలకూ మధ్య వ్యత్యాసంపై వైన్ షాప్ పరిసరాల్లో తెగ చర్చలు నడుస్తున్నాయని తెలుస్తోంది. ఈ సమయంలో కొత్త రేట్లు ఎలా ఉన్నాయనేది ఇప్పుడు చూద్దాం! ఈ జాబితాలో ముందుగా విస్కీల విషయానికొస్తే... సథరన్ బ్లూ ఎలైట్ విస్కీ క్వార్టర్ ధర రూ.150.. బీ10 ఒరిజినల్ బ్లెండెడ్ విస్కీ క్వార్టర్ రూ.320.. ఆఫీసర్ ఛాయిస్ క్వార్టర్ రూ.150.. బీ7 క్లాసిక్ బ్లెండెడ్ విస్కీ క్వార్టర్ రూ.230.. రాయల్ స్టాగ్ విస్కీ క్వార్టర్ రూ.230.. బ్లెండర్స్ ప్రైడ్ క్వార్టర్ రూ.360.. 100 పైపర్స్ క్వార్టర్ రూ.670.. రాయల్ గ్రీన్ క్వార్టర్ రూ.220.. రాయల్ స్టాగ్ క్వార్టర్ రూ.230 గా ఉంది. ఇదే సమయంలో... గోల్డెన్ స్ట్రిప్స్ విస్కీ క్వార్టర్ రూ.210.. మెక్ డొవెల్స్ నెం.1 విస్కీ క్వార్టర్ రూ.180.. రాయల్ ఛాలెంజ్ క్వార్టర్ రూ.230.. 8పీఎం క్వార్టర్ రూ.230.. ఆల్ సీజన్స్ క్వార్టర్ రూ.210.. అస్ట్రోకార్ట్ ప్రీమియం క్వార్టర్ రూ. 230.. టీచర్స్ 50 క్వార్టర్ రూ.990.. గా విస్కీల ధరలు ఉన్నాయి! ఇక బ్రాందీల ధరల విషయానికొస్తే... కైరోన్ రేర్ క్వార్టర్ రూ.300.. కింగ్స్ వెల్ క్వార్టర్ రూ.150.. కొరియర్ నెపోలియన్ క్వార్టర్ రూ.300.. మేన్సన్ హౌస్ క్వార్టర్ రూ.220.. మెన్సన్ హౌస్ ఆరెంజ్ క్వార్టర్ రూ.240.. మేన్సన్ హౌస్ గ్రీన్ ఆపిల్ క్వార్టర్ రూ.240.. మార్ఫస్ ఎక్స్సో క్వార్టర్ రూ.290.. రాయల్ ప్యాలెస్ ఫుల్ రూ.590.. గా ఉన్నాయి. ఇదే క్రమంలో... రమ్ విషయానికొస్తే... ఓల్డ్ మంక్ ఎగ్స్ట్రా స్పెషల్ క్వార్టర్ రూ.230.. ఓల్డ్ మంక్ గోల్డెన్ రిసర్వ్ క్వార్టర్ రూ.270.. బకర్డీ కార్టా క్వార్టర్ రూ.330.. గా ఉన్నాయి. ఇక మేజిక్ మూమెంట్ వొడ్కా క్వార్టర్ రూ.230 కాగా.. జునో సుపీరియర్ పింక్ వొడ్కా క్వార్టర్ రూ.270 గా ఉంది. ఇక బీర్ల ధరల విషయానికొస్తే... బ్లాక్ బాస్టర్ రూ.220.. కార్ల్స్ బెర్గ్ రూ.260.. కింగ్ ఫిషర్ రూ.200.. కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ రూ.220.. బ్రిటీష్ ఎంపైర్ రూ.220.. ఫోస్టర్స్ రూ.220 గా ఫిక్స్ చేశారు. దీంతో... గత ప్రభుత్వలో ఉన్న ధరలనే కంటిన్యూ చేశారు కాకపోతే వాటితో పాటు పాత బ్రాండ్స్ కూడా దొరుకుతున్నాయని వాపోతున్నారు మందు బాబులు! తీవ్ర నిరాశలో మందుబాబులు: ఏపీలో నూతన మద్యం పాలసి అమలులోకి వచ్చింది. ప్రైవేటు వ్యక్తుల చేతిలో లిక్కర్ షాపులు వచ్చి చేరాయి. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ఏపీలో వైన్ షాపులు తెరుచుకున్నాయి. అయితే... రూ.99కే క్వార్టర్ బాటిల్ అని ఎదురు చూసినవారికి మాత్రం నిరాశే ఎదురైంది. ఇంకా ఆ బ్రాండ్స్ రాలేదని వైన్ షాపుల యజమానులు చెబుతున్నారట. దీంతో... సణుగు కుంటూనో, గొణుగు కుంటూనో మళ్లీ పాత ధరలే రూ.120, రూ.150, రూ.180 చెల్లించి క్వార్టర్ బాటిల్స్ తీసుకెళ్తున్నారు. ఇక ఉన్నంతలో కాస్త కాస్ట్లీ తాగుతూ... రూ.220 క్వార్టర్ రూ.150 - రూ.180 మధ్య దొరుకుతుందని.. బీర్లు రూ.100 నుంచి 150 మధ్య దొరుకుతాయని భావించినవారు సైతం... మార్పులేని ధరలు చూసి ఫైరవుతున్నారని తెలుస్తోంది! ఏది ఏమైనా... ఏపీలో కొత్త లిక్కర్ పాలసీ వచ్చింది. చీప్ లిక్కర్ సంగతి కాసేపు పక్కనపెడితే... చాలా వరకూ మద్యంపై పాత ధరలనే కంటిన్యూ చేస్తున్నారనే గుసగుసలు కాస్త బిగ్గరగానే వినిపిస్తుండటం గమనార్హం!!

## ఓటుకు నోటు కేసు తేలదా?

ఎదుర్కొంటున్నారు. లేటెస్ట్ గా చూస్తే ఈ కేసు తాజా విచారణ వాయిదా పడింది. అయితే రేవంత్ రెడ్డి ఈ కేసులో విచారణలో ఉన్నా అది ఇండైరెక్ట్ గా టీడీపీ మీద చంద్రబాబు మీద ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. అలా చూస్తే కనుక తెలుగు రాష్ట్రాల సీఎంలు ఇద్దరూ ఓటుకు నోటు కేసులో ఉన్నారనే అంటున్నారు. ఈ ఇద్దరూ వేరు వేరు పార్టీలు అయినా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో దానికి భయపడుతున్నారు అని అంటున్నారు. ఏపీలో టీడీపీకి బీజేపీతో పొత్తు ఉంది. తెలంగాణాలో కాంగ్రెస్ నేరుగా బీజేపీని ఢీ కొంటోంది. కానీ రాజకీయాల్లో చాలా తెలియని కోణాలు కూడా ఉంటాయని అంటున్నారు. ఇక ఓటుకు నోటు కేసు ఒక పట్టాన తెమలదు. ఆ కేసు అలా సాగుతున్నంత కాలం ఈ ఇద్దరు సీఎంలు బీజేపీకి లొంగి ఉండాలని అంటున్నారు. ఎందుకు అంటే దేశంలో అందరికీ ఈ కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసు అని అంటున్నారు. ఎవరేమిటి అన్నది కూడా తెలుసు అని అంటున్నారు. ఇక ఈ కేసు ప్రభావం వల్లనేనా తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి తరచూ బీజేపీ కేంద్ర మంత్రులను తరచూ అఫీషియల్ గా అయినా కలుస్తున్నారు అన్న టాక్ కూడా ఉంది మరి. లేటెస్ట్ గా చూస్తే కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ హైదరాబాద్ వస్తే ఆయనతో ఒక అఫీషియల్ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అంతే కాదు ఏ కేంద్ర మంత్రి వచ్చినా ప్రోటోకాల్ ప్రకారం సీఎం వెళ్తున్నారు. కొన్ని సార్లు వెళ్లకపోయినా ఫరవాలేదు. రాష్ట్ర మంత్రులు అటెండ్ అవవచ్చు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఠంచనుగా హాజరవుతూ బీజేపీ కేంద్ర మంత్రులతో కలసి నవ్వులు చిందిస్తున్నారు. అంతే కాదు ఆయన ఢిల్లీకి వెళ్ళినపుడు కూడా వరసబెట్టి బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులను కలుస్తూ వస్తున్నారు. తెలంగాణా అభివృద్ధి కోసం అని చెబుతున్నా స్వామి కార్యక్రం స్వకార్యం అన్నది కూడా ఇందులోనే ఉంది అని అంటున్నారు.

## సమయం ఆసన్నమైంది

హయాంలో ఎక్కువ ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందనే విషయంపై రగడ నెలకొంది. ఇందులో భాగంగా... వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాడేపల్లిలో ఆయన ఇంటి చుట్టూ కట్టిన ఇనుప కంచెకు రూ.12.85 కోట్లు ఖర్చు చేశారని టీడీపీ విమర్శించింది. అయితే... అసలు ప్రజల సొమ్ము దుబారా చేయడంలో చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అంటూ "బాబు దుబారా" అని ఓ పోస్టర్ విడుదల చేసింది వైసీపీ. ఇదే సమయంలో 2014-19 మధ్య సొంత ఇళ్లకు.. హైదరాబాద్, విజయవాడల్లోని అద్దె ఇళ్లకు సైతం పబ్లిక్ ఫండ్స్ ఉపయోగించారంటూ వైసీపీ విరుచుకుపడుతోంది. ఈ సమయంలో నారా లోకేష్ ఎంట్రీ ఇచ్చారు. ఈ సందర్భంగా 19 జూలై 2021న జగన్ సర్కార్ హయాంలో ఇచ్చిన మెమో నెంబర్ 980660/పీఅర్వో.ఏ./ఏ2/2019 ని పోస్ట్ చేస్తూ... ఈ విధంగా జగన్ రూ.12.85 కోట్లు స్వాహా చేశారని.. తన వ్యక్తిగత ఉపయోగం కోసం ప్రజల సొమ్ము వాడారని విమర్శిస్తూ ఎక్స్ లో పేర్కొన్నారు. "జగన్ తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ 30 అడుగుల ఇనుప కంచెను నిర్మించాడు.. దానికి పూర్తిగా నగదు కొరత ఉన్న రాష్ట్ర ఖజానా చెల్లించబడింది" అని లోకేష్ తెలిపారు. పేదల ఇళ్ల కోసం ఖర్చు చేయగల్గిగే భారీ మొత్తాన్ని ఖర్చు చేయడానికి జగన్ అత్యవసర భద్రతా కారణాలను ఉదహరించారని మెమోలో ఉన్న అంశాలను ప్రస్థావించారు. ఈ సందర్భంగా.. జగన్ తన ఆనందాల కోశం విచ్చలవిడిగా ఖర్చు చేసిన టన్నుల కొద్దీ ప్రజాధనానికి లెక్కలు చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని లోకేష్ ఎక్స్ లో పెట్టిన పోస్ట్ లో పేర్కొన్నారు.

## జమిలితో వైసీపీకి

అన్నది కూడా చర్చగా ఉంది. అధికారంలో ఉన్నపుడే పాతిక ఎంపీ సీట్లలో గట్టి అభ్యర్ధులు దొరకక వైసీపీ ఇబ్బంది పడింది. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లోనూ చాలా మార్పులు చేసుకుంది. ఇపుడు అధికారమూ పోయి ప్రతిపక్ష పాత్ర కూడా లేకుండా అసలు జనంలోకి రాని అధినాయకత్వం నిస్తేజంలో కేడర్ ఇవన్నీ చూస్తూంటే జమిలి ఎన్నికలు వైసీపీకే ఎక్కువ షాక్ ఇస్తాయని అంటున్నారు. అయిదేళ్ల పాటు చంద్రబాబు పాలిస్తే గతంలో చివరాఖరులో వ్యతిరేకత వచ్చింది. ఇపుడు మూడేళ్ళకే జమిలి ఎన్నికలు అంటే అధికార పార్టీ మీద తక్కువలో తక్కువ యాంటీ ఇంకెంబెన్సీ వస్తుంది దానిని ఎలా ఒవర్ కం చేయాలో చంద్రబాబుకు బాగానే తెలుసు అని అంటున్నారు. ఎన్నికలు అంటే ప్రతిపక్షానికి సంబరమే కానీ అదే సమయంలో టఫ్ జాబ్ అని అంటున్నారు అన్ని బలాలు దగ్గర ఉంచుకున్న అధికార పక్షానికి ఈ విషయంలో అడ్వాంటేజ్ అవుతుందని అంటున్నారు. కేంద్రం సహకారం కూడా జమిలి ఎన్నికల్లో మరోసారి కూటమికి దక్కబోతోంది అని అంటున్న వేళ వైసీపీకి జమిలి ఎన్నికలు నిజంగానే పెను సవాల్ అని అంటున్నారు. ఇప్పటి నుండీ పార్టీని గట్టిగా పటిష్టం చేసుకుని ఉన్న నేతలను కాపాడుకుంటూ పార్టీకి కొత్త ఉత్తేజాన్ని తేవాల్సి ఉంది. లేకపోతే మాత్రం ఈ ఎన్నికలు వైసీపీకి అగ్ని పరీక్షగా మారుతాయని అంటున్నారు. పొరపాటున జమిలి ఎన్నికల్లో వైసీపీకి ప్రతికూల పరిస్థితులు వస్తే మళ్లీ 2032లోనే ఎన్నికలు అప్పటికి రాజు ఎవరో మంత్రి ఎవరో అన్నాది కూడా అర్ధం కాదని అంటున్నారు. సో ఎన్నికలు ముందుగా వస్తున్నాయని సంబరం కాదని తాము ఎంతవరకూ ప్రిపేర్ అయ్యామన్నదే ముఖ్యమని అంటున్నారు.

## జగన్ పిట్ట పలుకులు

చేయాలన్నా.. కూడా ఆయన ట్విట్టర్‌నే ఎంచుకున్నారు. అయితే.. వాస్తవానికి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్‌కు ఇలా చేయడం సరైన విధా నం కాదన్న వాదన వైసీపీలోనే వినిపిస్తుండడం గమనార్హం. ఎందుకంటే.. ప్రజాదరణ లేని నాయకులు.. లేదా.. సమయం, తీరుబడి లేని వారే ట్విట్టర్‌ను ఎంచుకుంటారు. ముఖ్యంగా ప్రజలకు కొత్తగా పరిచయం అయ్యేవారు.. లేదా.. రాజకీయాల్లో విరామం లేకుండా ఉన్నవారు ట్విట్టర్ ద్వారా తాము చెప్పాలని అనుకున్న విషయాలను చెబుతారు. వాటిని ఎక్కువ మంది చదువు తారా? లేదా? అనేది సంబంధం లేకుండా చెప్పాలనుకున్నది చెప్పేస్తారు. కానీ, జగన్ విషయానికి వస్తే.. మాత్రం ప్రజాదరణ ఉన్న నాయకుడే కాకుండా.. నిన్న మొన్నటి వరకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బలమైన నాయకులు కూడా ఉన్నారు. ఇక, మీడియా పరంగా సొంతగానే ఆయనకు మీడియాకు ఉంది. ఎంత సేపు మాట్లాడినా లైవ్ ఇచ్చే చానె ళ్లు కూడా ఉన్నాయి. అయినా.. జగన్ మాత్రం పిట్టపలుకు లకే పరిమితం అయ్యారు. ఈ పరిణామాలు.. ఆయనకు ఊపు తీసుకురాకపోగా.. అసలు ప్రజల్లోకి కూడా చేరడం లేదు. ఇక, వీటిని చూస్తున్నవారి స్పం దన కూడా అంతంత మాత్రంగానే ఉంది. తాజాగా ఇసుక విధానం, లాటరీ, మాఫియా అంటూ.. సుదీర్ఘ ట్వీట్ చేశారు. కానీ, దీనిని ఎక్కువ మంది పట్టించుకోలేదు. అదేసమయంలో పార్టీ పరంగా కూడా జగన్‌కు పెద్దగా స్పందన రావడం లేదు. ప్రజల్లోకి వస్తే.. అక్కడ మాట్లాడితే.. ఉండే ఊపు, ఉత్సాహం ఎక్కువగా ఉంటుందని.. దీనివల్ల పార్టీ పుంజుకునేందుకు.. ముఖ్యం గా ప్రజలు చర్చించుకునేందుకు కూడా అవకాశం ఉంటుందని పార్టీ నాయకులు చెబుతున్నారు. నాలు గు గోడల మధ్య కూర్చుని.. ట్విట్టర్‌కే పరిమితమైతే.. పార్టీ మాట ఎలా ఉన్నా.. జగన్‌ను కూడా మరిచిపోయే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

# ఓటమికి జగనే కారణం !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

2019 సార్వత్రిక ఎన్నికల సమయం. ఆ ఎన్నికల్లో ఒంటరిగా సత్తా చాటాలని పోటీ చేసిన జనసేన కేవలం ఒకే ఒక్క స్థానంలో విజయం సాధించింది. అది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గం. అక్కడ జనసేన పార్టీ నుంచి రాపాక వరప్రసాద్ గెలుపొందారు. దీంతో... రాజోలుని జనసేన కంచుకోటగా అభివర్ణించారు జనసైనికులు. అయితే... కారణం ఎవరనే సంగతి కాసేపు పక్కనపెడితే... రాపాక వరప్రసాద్, గాజు గ్లాసుకు దూరం జరుగుతూ ఫ్యాన్ కిందకు చేరిపోయారు. దీనిపై జనసైనికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.. తమదైన శైలిలో నిరసన తెలిపారు. దీంతో... ఈ గెలుపు పార్టీది కాదని, తనపై నమ్మకంతోనే ప్రజలు గెలిపించారని పలికారు రాపాక. దీంతో... రాజోలు నియోజకవర్గంలో జనసైనికులకు బద్ధ శత్రువు అయిపోయారు రాపాక వరప్రసాద్. అనంతరం పూర్తిగా వైసీపీ మనిషిగా మారిపోయారు. అయితే... రాపాక వరప్రసాద్ వ్యవహారశైలి వైసీపీలో సమస్యగా మారిందని.. అది నచ్చకపోవడంతో వైసీపీ రాజోలులో రెండుగా చీలిపోయిందనే కామెంట్లు వినిపించాయి. ఈ సమయంలో మాజీ మంత్రి, సీనియర్ నేత గొల్లపల్లి వైసీపీలో చేరడం, ఆయనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తూ.. రాపాకను అమలాపురం ఎంపీగా పోటీ చేయాలని జగన్ కోరడం.. ఆ ఎన్నికల్లో రాపాక ఓటమి పాలవ్వడం తెలిసిందే. ఇదే సమయంలో ఎమ్మెల్యేగా గొల్లపల్లి ఓటమికి కూడా తెరవెనుక రాపాక చేసిన రాజకీయ కూడా ఒక కారణం అని స్థానిక నేతలు చెబుతుంటారు. ముహూర్తం ఫిక్స్! ఇప్పుడు మరోసారి రాపాక పార్టీ మారో ఆలోచన చేయడం మొదలుపెట్టారని తెలుస్తోంది. అయితే... ఆయన ఏ పార్టీలోకి వెళ్తారనేది ఇప్పుడు కీలకంగా మారింది. జనసేనలో వెళ్లడానికి అటు పవన్ కానీ, ఇటు జన సైనికులు కానీ అంగీకరించరని అంటున్నారు. ఇదే సమయంలో పవన్ తో మైత్రిలో ఉండగా సైకిల్ ఎక్కించుకునే అవకాశం కూడా తక్కువని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీలోకి వెళ్లే అవకాశాలున్నాని చెబుతున్నారు. మరోపక్క జనసేన తరుపున జరుగుతున్న మీటింగులకు రాపాక హాజరువుతున్నారనే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

## అజ్ఞాతంలో షర్మిల

పత్రికలు.. ప్రధాన మీడియా కూడా.. షర్మిలకు భారీ కవరేజీ ఇచ్చేవి. షర్మిల మాట్లాడితే వార్త! అన్నట్టుగా వ్యవహరించారు. అయితే.. గత నెల రోజుల నుంచి కూడా షర్మిలకు ప్రధాన మీడియా ప్రాధాన్యం తగ్గించేసింది. ఒకప్పుడు బ్యానర్ ఐటంలు, ఫస్ట్ పేజీ ఐటంలుగా ప్రచురించి.. గొప్పగా హైలెట్ చేసిన విషయం తెలిసిందే. అయి తే.. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. గత నెల రోజులుగా షర్మిల ఎక్కడ మాట్లాడినా.. పెద్దగా పట్టించు కోవడం మానేశారు. నిన్న మొన్నటి వరకు కనీసం.. ఆమె వార్తలు లోపలి పేజీల్లో అయినా.. ఎక్కడో ఒక చోట చిన్న ఫొటోతో సహా కనిపించేవి. కానీ, రాను రాను షర్మిలకు ప్రాధాన్యం తగ్గిపోయింది. ప్రధాన మీడియా షర్మిల వార్తలకు ప్రాధాన్యం తగ్గిం చేసింది. పోనీ.. షర్మిల బయటకు రావడం లేదా? ట్విట్టర్‌లో స్పందించడం లేదా? అంటే.. స్పందస్తు న్నారు. కానీ, ఆమెకు మైలేజీ రావడం లేదు. మీడియా కూడా పట్టించుకోవడం లేదు. దీనికి కారణం ఏంటి? అనేదిమిలియన్ డాలర్ల ప్రశ్న. ఆమె జగన్‌ను తిట్టకపోవడం.. వైసీపీపై దూకుడు తగ్గించడం.. ప్రధాన కారణాలు. అంతేకాదు.. మరో కోణం కూడా ఉంది. కూటమి సర్కారుపై గత నెల రోజుల నుంచి నిశిత విమర్శలు చేస్తున్నారు షర్మిల. వరద సాయం సహా.. ఇతర అంశాలపై దూకుడుగావ్యవహరిస్తున్నారు. తాజాగా మద్యం లాటరీ విషయంలో సిండికేట్ వ్యవహారాన్ని షర్మిల నిలదీశారు. జగన్‌ను ఎలా అయితే ఆమె నిలదీశారో.. ఇప్పుడు చంద్రబాబును కూడా అలానే నిలదీశారు. సిండికేట్ వ్యవహారం అంతా కూడా చంద్రబాబుకు తెలిసే జరుగుతోందన్నారు. అయితే.. ఎక్కడా షర్మిల ఊసు కానీ, మాట కానీ.. ప్రధాన మీడియా ప్రచురించలేదు. సో.. ఇప్పటికైనా.. షర్మిల తన స్థాయి.. ఏంటో గుర్తించాలని అంటున్నారు పరిశీలకులు.

## వానపల్లి పల్లాలమ్మ అమ్మవారి

సందర్శన సందర్భంగా ఆలయ భక్తు ల ప్రయోజనాల దృష్ట్యా వానపల్లి గ్రామస్తులు కోరిన విధంగా అవసరా ల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింద న్నారు. ఆలయానికి పార్కు నిర్మాణం, పొంగల్ షెడ్ నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం, మరుగు దొడ్లు స్నానాలు గదులు నిర్మాణం, ఓవర్ హెడ్ ట్యాంకు తోపాటుగా త్రాగునీరు ఏర్పాటు, చేసింది ఆలయానికి అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తుల వసతి నిమిత్తం 10 గదులు నిర్మాణం, అంతర్గత రోడ్ల నిర్మాణం, దుకాణాల నిర్మాణం నివేదన శాల, పార్కింగ్ తోపాటు వీధి దీపాలు ఏర్పాట్లపై ప్రతి పాదించినట్లు తెలిపారు. వీటిలో 1)పొంగల్ షెడ్ నిర్మాణం, 2)ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం, 3)మరుగు దొడ్లు స్నానాలు గదులు నిర్మాణం కొరకు రూ. 83 లక్షలను దేవాదాయ ధర్మాదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ నుండి విడుదల చేస్తుందని తెలిపారు. అయితే పార్కు నిర్మాణానికి సంబంధించి రూపొం దించిన అంచనాలు కామన్ గుడ్ ఫండ్ మార్గదర్శకాలకు అను గుణంగా లేనందున పర్యాటక శాఖ ద్వారా లేదా ఇతర ప్రత్యామ్నా య నిధుల ద్వారా నిర్మా ణ పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి పనులను చేపట్టడానికి తగినంత స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ, ఆలయ అభివృద్ధి పనులు చేసేంత ఆర్థిక స్తోమత లేదని, జలజీవన్ మిషన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాం క్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. ఆల యంలో గ్రామదేవత ఆగమం ప్రకారం పూజలు జరుగు తున్నాయన్నారు. భవిష్యత్తులో ఎటువంటి వరద ముంపు రాకుండా కాలువ పై రివిట్మెంట్ గోడ ఎత్తును పెంచాలని, సరి హద్దులు ఏర్పాటుకు పటిష్టమైన చర్యలు గైకొనాలని సూచించారు. కాంపౌండ్ వాల్ కు లైటింగ్ కొరకు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆలయ ప్రాంగణం అంతా పచ్చదనం నీడ నింపడా నికి వృక్షజాతి మొక్కలు విరివిగా పెంచాలన్నారు. ఈ అభివృద్ధి పనులు అన్నింటిని రానున్న డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో దేవాదా య ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ డి ఎల్. వి రమేష్ బాబు, కార్యని ర్వాహక ఇంజనీర్ టి దుర్గేష్ కుమార్, అసి స్టెంట్ కమిషనర్ వి సత్య నారాయణ, స్పెషల్ డి ప్యూటీ కలెక్టర్ వి మదన్మో హన్రావు, తదితరులు పా ల్గొన్నారు.

## విచారణకు సజ్జల రావాల్సిందే !

పేరొన్నారు. దీంతో... గురువారం ఏమి జరగబోతుంది అనేది ఆసక్తిగా మారింది. నాడు టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి హోదాలో పట్టాభి... వైసీపీ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై అభ్యంతర వ్యాఖ్యలు చేయడంతో.. ఆగ్రహించిన వైసీపీ శ్రేణులు ఈ దాడికి పాల్పడినట్లు కథనాలొచ్చాయి. అప్పట్లో ఈ విషయం తీవ్ర సంచలనం రేకెత్తించింది. కాగా... వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 అక్టోబరు 19న ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు, నేతలు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి!! దీనిపై కేసు నమోదు కావడంతో ఇప్పటికే పలువురు వైసీపీ నేతలను పోలీసులు విచారించారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే బాపట్ల మాజీ ఎంపీ నందిగాం సురేష్ ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే! ఇదే సమయంలో పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, దేవినేని అవినాశ్ లను ఇప్పటికే పలు దఫాలుగా పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారించారు. ఈ నేపథ్యంలో... ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆయన విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికే లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా మంగళగిరి రూరల్ పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. 17న విచారణ నిమిత్తం రావాలని నోటీసులో పేర్కొన్నారు.



# ఇద్దరు దొంగల అరెస్టు

## రూ.5,15 000 స్వాధీనం

**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్**

గతనెలలో గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ఓ సంస్థలో దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని పోలీసులు బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్ హెచ్ ఓ. వంశీధర్ తెలిపారు. గుంటూరు నగరంలోని శారదా కాలని, స్వర్ణభారతి నగర్ కు చెందిన ఇద్దరిని గుంటూరు నగరంలోని నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల వై జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.5,15,000 లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.



# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ముగ్గురు తెలుగువాళ్లు మృతి రాండాల్ఫ్ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన ఘటన**

**వాషింగ్టన్ :** దక్షిణ బాన్‌హామ్‌కు ఆరు మైళ్ల దూరంలో స్టేట్ హైవేపై సాయంత్రం 6.45 గంటలకు (అమెరికా కాలమానం) రెండు వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం ప్రాథమిక సమాచారం ప్రకారం.. మృతులు తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన తిరుమూరు గోపి, శ్రీకాళహస్తికి చెందిన రాజినేని శివ, హరిత తీవ్రంగా గాయపడిన హరిత భర్త సాయి చెన్ను.. పరిస్థితి విషమం

# ఎడిటర్ వాయిస్

EDITORIAL

## ఆకలి సూచిలో అధమం

ఏమీ లేకపోయినా ఇలాలిమారి కోడి ఇల్లెక్కి కూసిందన్నది లోకోక్తి. పదేళ్ల తమ జమానాలో దేశం అంతైంది ఇంతైందని ప్రధాని మోడీ, బిజెపి, వారి వందిమాగదులు దేశ విదేశాల్లో గొప్పలకు పోతున్న సమయంలో తాజాగా 2024 సంవత్సరానికి ప్రకటించిన ప్రపంచ ఆకలి సూచి (గ్లోబల్ హంగర్ ఇండెక్స్-జిహెచ్ఐ) అదంతా వాగాడంబరమేనని కొట్టిపారేసింది. మొత్తం 127 దేశాల్లో భారత్ 105వ స్థానంలో నిలిచింది. కన్‌సర్న్ వరల్డ్ వైడ్, వెల్త్ హంగర్ లైఫ్ సంస్థలు సంయుక్తంగా జిహెచ్ఐ వివరాలను ఏటా ప్రచురిస్తున్నాయి. అత్యంత సిగ్గు చేటైన విషయం ఏంటంటే.. మన పొరుగునున్న నేపాల్, శ్రీలంక, మయన్మార్, పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ కంటే కూడా ఇండియా వెనకబడటం. తెల్లారి లేస్తే పాక్, అఫ్ఘాన్‌లపై ఒంటికాలిపై లేచే మోడీ సర్కారుకు ఈ పరిణామం తలదించుకోవాల్సిన అగత్యాన్ని కల్పిస్తుంది. ప్రస్తుత నివేదికలో భారత్ స్కోరు 27.3 శాతం. 2016లోని 29.3 శాతం కంటే కొద్దిపాటి మెరుగుదల ఉందనిపించినా పొరుగు దేశాలతో పోల్చితే ఇంకా వెనకబాటే కొనసాగడాన్ని గమనించాలి. ఆకలి సమస్యలో మన దేశం 'తీవ్ర స్థాయి' కేటగిరీలోనే ఉందని జిహెచ్ఐ కుండబద్దలు కొట్టింది. దీన్నిబట్టి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ప్రజల ఆకలి కేకలు మిన్నంటుతూనే ఉన్నాయని తెలుస్తుంది. భారత్‌లో పోషకాహార లోపంతో బాధ పడేవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోందన్న జిహెచ్ఐ ఉద్ఘాటన ఆందోళనకర విషయం. సర్వ రోగాలకు హేతువు పోషకాహార లోపమని ఆరోగ్య శాస్త్రాలు నొక్కి వక్కాణిస్తున్నాయి. ఐదేళ్లలోపు చిన్నారుల్లో 2.9 శాతం మంది మృత్యువాత పడుతుండటం విషాదం. 13.7 శాతం మంది పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల సంఖ్య మన దేశంలోనే ఎక్కువ.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## నేడు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు సెలవు

* జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్** అక్టోబర్ 17వ గురువారం తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు, జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో, వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముం దస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా పరి ధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయి డెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు జూనియర్ కళాశాలలకు అక్టోబర్ 17న (నేడు) గురువారం సెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజ మా న్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.







### వినియోగదారులకు పారదర్శకంగా

## ఉచిత ఇసుకను సరఫరా చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా అధికారులకు ఆదేశం**

**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** ఉచిత ఇసుక విధానంలో భాగంగా కంచికచర్ల మండలం పెండ్యాల 1,2 రీచ్‌ల పరిధిలోని నందిగామ మండలం కంచెల గ్రామంలోని ఇసుక స్టాక్ యార్డ్, వత్సవాయి మండలం శనగపాడు, ఇందుపల్లి స్టాక్ యార్డ్‌లను బుధవారం జాయింట్ కలెక్టర్ నిధి మీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా 15 రీచ్‌లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని దీనిలో భాగంగా ముందుగా నేడు నాలుగు రీచ్‌లను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నీటి ప్రవాహం ఉన్నందున 11 రీచ్‌లలో ప్రవాహం తగ్గిన వెంటనే ప్రారంభించి ఇసుకను అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన నాలుగు రీచ్‌లలో 3 లక్షల 69 వేల మెట్రిక్ టన్నులతో పాటు ఇప్పటికే అందుబాటులో ఉన్న మొగులూరు, కీసర, అనుమంచిపల్లి స్టాక్ యార్డ్‌లతో కలిపి మొత్తం 15 రీచ్‌లకు సంబంధించి 11 లక్షల 6వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ప్రారంభించిన రీచ్‌లకు సంబంధించి మ్యాపింగ్ నిర్వహిస్తున్నందున రేపటి నుండి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఇసుకను వినియోగదారులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. కొత్తగా ప్రారంభించిన రీచ్‌లలో జిల్లా ఇసుక స్థాయి కమిటీ టన్ను ఇసుక 232 రూపాయల ధరను నిర్ణయించడం జరిగిందన్నారు. ఉచిత ఇసుక విధానంలో మరింత పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటించడంతో పాటు ఇసుక సరఫరా పై నిరంతర నిఘా ఉంచాలన్నారు. స్టాక్ యార్డ్‌లలో ఇసుక సరఫరా, నిల్వలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు ప్రదర్శించడంతో పాటు ఆన్‌లైన్‌లో ఉంచాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా అన్నారు. కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు వీరాస్వామి, నందిగామ ఆర్‌డివో బాలకృష్ణ ఉన్నారు.

## కక్ష సాధింపు చర్యలు- వేధింపుల పర్వం - అందుకే ఎయిర్‌పోర్టులో నన్ను ఆపారు

**వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి**

**తాడేపల్లి, విశ్వంవాయిస్ న్యూస్** ఎల్లో మీడియా దారుణ దుష్ప్రచారం: నిన్నటి (15వ తేదీ, మంగళవారం) నుంచి ఎల్లో మీడియా నాపై అదేపనిగా దుష్ప్రచారం చేస్తోంది. నేను విదేశాల నుంచి వస్తుంటే, నన్ను విమానాశ్రయంలో ఆపితే.. నేను నేరం చేసి పారిపోతుంటే ఆపినట్లు.. వారి పైత్యమంతా ఒలకపోస్తున్నారు. డిబేట్లలో దారుణంగా చర్చిస్తున్నారు. తమకు మీడియాలో బలం ఉంది కాబట్టి, ఏ అబద్దాన్ని అయినా ప్రచారం చేయొచ్చని అలా చేస్తున్నారు.

అకారణంగా ఆపారు: నేను, నా కుటుంబంతో ఈనెల 7న ఢిల్లీ నుంచి బాలి వెళ్లి, 14వ తేదీన తిరిగి వచ్చాను. ఢిల్లీ విమానాశ్రయంలో మధ్యాహ్నం 3.30కి ల్యాండ్ అయ్యాను. 6 గం.కు విజయవాడ ఫ్లైట్ క్యాచ్ చేయాల్సి ఉంది. అక్కడ నన్ను ఇమ్మిగ్రేషన్ వాళ్లు ఆపారు. కారణం మాత్రం చెప్పలేదు. తమకు గుంటూరు ఎస్పీ నుంచి లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్ఓసీ) వచ్చిందని చెప్పారు. నేను విదేశాలకు వెళ్లడం లేదని, తిరిగి వస్తున్నానని, ఇప్పుడు కూడా విజయవాడకే వెళ్తున్నానని చెప్పినా, తామేం చేయలేమన్నారు. అది వేధింపు తప్ప, మరేదీ కాదు. ఈనెల 25వరకు ఏ చర్య తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని చెప్పడంతో, మోడిఫికేషన్ చేశారు. దాంతో ఆరోజు ఫ్లైట్ మిస్ అయి, మర్నాడు ఉదయం ఫ్లైట్‌కు విజయవాడ వచ్చాను.

ఇంత దారుణ వేధింపా?: చట్టం అనేది ఒకటి ఉంటుంది కదా? అధికారం ఉండొచ్చు. కేసులు పెట్టొచ్చు. కానీ కోర్టులు అనేవి ఉన్నాయి కదా? మేము కచ్చితంగా కోర్టును ఆశ్రయిస్తాం. మాకు కోర్టులపై విశ్వాసం ఉంది. పోలీసు వ్యవస్థను చంద్రబాబు నిర్వీర్యం చేశారు. నిన్న గుంటూరు ఎస్పీ నుంచి ఇమ్మిగ్రేషన్ అధికారులకు నిన్న లెటర్ వచ్చింది. అందులో నన్ను ఆపాల్సిన అవసరం లేదని రాశారు. నేను బాలి వెళ్లింది ఈనెల 7న అయితే, నాపై లుక్ అవుట్ నోటీస్‌ను ఈనెల 10న ఇచ్చారు. అంటే నేను వెళ్లినట్లు తెలుసుకుని ఆ నోటీసు ఇచ్చారేమో?. అయినా నాపై ఎల్లో మీడియాలో పిచ్చిపిచ్చిగా విమర్శలు. వ్యాఖ్యలు. ఆరోపణలు. పారిపోవాల్సిన అవసరం లేదు: నేను పారిపోతుంటే పట్టుకున్నారని ఆరోపణలు చేశారు. అసలు మేమెందుకు పారిపోతాము. ఏం తప్పు చేశామని? మాపై మీరు తప్పుడు కేసు పెట్టారు. ఆనాడు మీమీద కేసులు పెట్టారంటే, అన్నింటికీ ఆధారాలు ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ఆధారాలతో సహా అడ్డంగా దొరికినా మీ పెండ్యాల శ్రీనివాస్ నోటీస్ తీసుకుని విదేశాలకు పారిపోయారు. చంద్రబాబు అరెస్టు కూడా కక్ష సాధింపుతో జరగలేదు. సిట్ దర్యాప్తు తర్వాత పక్కా ఆధారాలతోనే ఆయన్ను అరెస్టు చేశారు. అచ్చెన్నాయుడుపై కేసు కూడా అంతే. అన్ని ఆధారాలతోనే ఆయన్ను అరెస్టు చేశారు. మేం ఏ తప్పు చేయలేదు. మీ పార్టీ ఆఫీస్‌మీద దాడి ఎప్పుడో మూడేళ్ల క్రితం జరిగింది. అది కూడా ఎందుకు జరిగిందో అందరికీ తెలుసు.




అయినా, అంత నిస్సిగ్గుగా ఎలా మాట్లాడుతున్నారు. ఎందుకంత నీచంగా వ్యాఖ్యలు, విమర్శలు చేస్తున్నారు.

హైకోర్టు ప్రొటెక్షన్ ఉన్నా..: ఆ కేసులో నన్ను ఎక్కడో 131వ ముద్దాయిగా చేర్చారు. కేసులో నాపేరు నమోదు చేయడంతో, కోర్టును ఆశ్రయిస్తే, సెప్టెంబరు 20న హైకోర్టు ఆదేశం ఇచ్చింది. అక్టోబరు 25 వరకు నాపై ఏ చర్య తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. మరి అంత క్లియర్‌గా ఆదేశాలు ఉంటే, నేను విదేశాలకు వెళ్లి, తిరిగి వస్తుంటే, ఆపడం ఏమిటి? కోర్టు డైరెక్షన్ వచ్చిన తర్వాత 17 రోజులకు నేను విదేశాలకు వెళ్లి, 24 రోజుల తర్వాత తిరిగి వస్తుంటే, ఎల్ఓసీ పేరుతో ఆపడం ఏమిటి? మరోవైపు ఎల్లో మీడియాలో కనీస ఇంగిత జ్ఞానం లేకుండా విమర్శలు చేయడం అత్యంత హేయం. ఆ ఛానళ్లలో గతి తప్పిన పిచ్చి చర్చలు. విమర్శలు, వ్యాఖ్యలు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం అనేది లేదు. అంతా గుండారాజ్యం. లోకేష్ చెప్పినట్లు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. పోలీసుల వ్యవహారం అలా ఉంటే, ఛానళ్లలో పిచ్చి డిస్కషన్స్ చేస్తూ, అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్నారు.

నిస్సిగ్గుగా తప్పుడు ప్రచారం: నిన్న చూశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఈడీ ఆస్తులు అటాచ్ చేస్తే.. ఈడీ చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇచ్చినట్లు ప్రచారం చేస్తున్నారు. ఏమైనా కామన్‌సెన్స్ ఉందా?. అక్కడ స్కామ్ జరిగింది కాబట్టే, ఈడీ కేసు దర్యాప్తు చేస్తోంది. ఆస్తుల అటాచ్‌మెంట్ జరుగుతోంది. ఆ కేసు అంత క్లియర్‌గా ఎస్టాబ్లిష్ చేస్తుంటే, చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇస్తూ, తమ మీడియాలో రాయిస్తున్నారు. చంద్రబాబు నేరం చేశాడు కాబట్టే, ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. అయినా దాన్ని క్లీన్‌చిట్ అని సిగ్గు లేకుండా రాస్తున్నారు. అలా జనాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.

టార్గెట్ ప్రకారమే..: అంటే, వారు టార్గెట్ చేసుకున్న వారిని ఎలాగోలా కేసులో ఇరికించేందుకు.. ఎవరినో పట్టుకురావడం, ఏదేదో చెప్పించడం అలవాటుగా మారింది. ముంబై నటిని తీసుకొచ్చి ఎవరెవరి పేర్లో చెప్పించారు. నిజానికి టీడీపీ ఆఫీస్‌మీద దాడి ఘటనలో అసలు కేసే లేకపోతే, దాన్ని ఇప్పుడు సీఐడీకి అప్పగిస్తారట. అందుకే ఇవన్నీ కక్ష సాధింపు, వేధింపులు తప్ప, మరొకటి కాదన్న శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి తేల్చి చెప్పారు.

### మా నివాసాల మధ్య బ్రాందీ షాపు వద్దు అంటూ

## ఆందోళన చేపట్టిన శాంతినగర్ ప్రజలు

**గ్రామస్తుల ఆందోళనతో షాపు మొయించిన పోలీసులు**



**బుచ్చిరెడ్డిపాలెం, శ్వంవాయిస్ న్యూస్**

బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని ముంబై జాతీయరహదారికి ఆనుకొని వున్న శాంతినగర్ సమీపంలో బ్రాందీ షాపు వద్దని మహిళలు నిరసన చేపట్టారు. తమ నివాసాల వద్ద బ్రాందీ షాపు తో అనేక సమస్యలు,గొడవలు వస్తున్నాయని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడే చేరుకొని స్థానికులతో, షాపు యజమానులతో మాట్లాడి షాపును మూయించి వేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తాగుబోతుల ద్వారా నరకాన్ని అనుభవించామని వాపోయారు. తమ ఇళ్ల పక్కనే మద్యం సేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తమ ఇళ్లలో దొంగతనాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు మళ్లీ 5 సంవత్సరాలు ఇక్కడే బ్రాందీ షాపు ఏర్పాటు చేసి తమను మరింత ఇబ్బందులకు గురి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తాగుబోతులు అటుగా వెళ్లే మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని వాపోయారు.ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తమ సమస్య ను తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే స్పందించి అక్కడ షాపు పెట్టవద్దు అని చెప్పినా ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతరు చేస్తూ మద్యం షాప్ ఓపెన్ చేశారని ఇకనైనా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందించి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు.

## 600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసిన జగ్గంపేట పోలీసులు




**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారున రహస్యంగా సారా బట్టి నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై రఘునాథరావుకు వచ్చిన సమాచారం మేరకు బుధవారం ఉదయం తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి, ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సారా తయారీ సామాగ్రిని ధ్వంసం చేశారు. సారా తయారీ పాల్పడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని,అతనిపై కేసు నమోదు చేశారు.

### ఏఐఎస్‌ల పిటిషన్‌ను

## డిస్మిస్ చేసిన హైకోర్టు




**హైదరాబాద్, శ్వంవాయిస్ న్యూస్** తెలంగాణ హైకోర్టులో ఏఐఎస్‌లకు ఊరట దక్కలేదు. ఏఐఎఎలు వేసిన పిటిషన్ ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు క్యాట్ ఆదేశాలను సమర్థించింది. 15 రోజులపాటు ఊరట కల్పించాలన్న ఏఐఎఎల విజ్ఞప్తిని కూడా హైకోర్టు తోసిపుచ్చింది. ఇలాంటి వ్యవహారాల్లో ప్రతిసారి జోక్యం చేసుకుంటే సమస్యలు మరింత జటిలమవుతాయని తెలిపింది.

### సామాజిక అవధులు దాటి సమాజంలో

## అందర్నీ ఒకటి చేసేది క్రీడలే

**16వ ఈశా ఫౌండేషన్ గ్రామోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**అమరావతి, శ్వంవాయిస్ న్యూస్** 16వ ఈశా ఫౌండేషన్ గ్రామోత్సవం వేడుకలకు సంబందించిన గోడ పత్రికను సచివాలయంలోని రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి కార్యాలయం లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు ఆవిష్కరించారు. ఈశా ఫౌండేషన్ వారు గ్రామోత్సవం అనే పత్ర్యేకమైన క్రీడ వేడుకను నిర్వహించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆటలు ఆడడం ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని, వ్యసనాలు, అనారోగ్యకరమైన జీవనశైలి నుండి పజ్రలను బయటకు తీసుకురావడానికి సహాయపడుతుందని, కలిసి ఆటలు ఆడేప్పుడు అందరూ తమ గుర్తింపులను వదిలి ఆటలో లీనమవుతారని, సామాజిక అవధులను దాటి అందరినీ ఒక్కటి చేసి సమాజంలో సామరస్యాన్ని , ఆరోగ్యకరమైన పోటీస్ఫూర్తిని పెంపొందిస్తుందాని ఆటగాళ్ళలో ఆత్మగౌరవాన్ని ఆత్మవిశ్వాసం కలిస్తుందని మంత్రి పేర్కొన్నారు. 2004లో తమిళనాడులో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 30,000 గ్రామాలలో వాలీబాల్, త్రోబాల్ కబడ్డీ ఆటలలో 1,59,000 మందిపైగా ఆటగాళ్ళు, 13,350కిపైగా జట్లు, 28,350 మందికిపైగా గ్రామీణ మహిళలు ముఖ్యంగా గృహిణులు పాల్గొన్నారని. ఇందులో రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితం. పవ్రేశం కూడా ఉచితం. తీసుకురావడానికి అంతరించిపోతున్న సాంపద్రాయ కళలను పునరుద్ధరించడానికి, గ్రామం మొతాన్ని ఒకచోటికిచేర్చి వేడుకగా, ఉత్సా హాన్ని తీసుకువస్తుంది. రిజిస్టర్ చేసుకోడానికి: 8300030999 లేదా isha.co/gramotsavam సందర్శించగలరు కోరారు. ఈ కార్యక్రమంలో యువజన వ్యవహారాలు ముఖ్యకార్యదర్శి వినయ్ చంద్, ఈశా ఫౌండేషన్ వాలంటీర్లు రాఘవ్ ముఖుంద్, రాధిక జీవి, భరత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం/ అక్టోబర్/17/2024

www.viswam voice.com

### అధికారులు ప్రభుత్వానికి

# మంచిపేరు తేవాలి

### క్రైస్తవ స్మశానాలు విస్తరణపై దృష్టి పెట్టండి

### మండల సమావేశానికి రాకపోతే చర్యలు తప్పవు





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలో అధికారులు అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. బుధవారం ఎంపీపీ ఉల్లి సూర్యకుమారి బుజ్జిబాబు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. శాఖలవారీగా ప్రభుత్వ పథకాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి, అర్హులైన వారికి అందేటట్లు చూడాలన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యతతో అభివృద్ధి పనులు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. వ్యవసాయశాఖ అధికారిణి మాట్లాడుతూ మండలంలో 13వేల ఈ క్రాఫ్ట్ నమోదు, 7వేల ఈ కేవైసీలు నమోదు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని రైతులు సిఫార్సు చేసిన మిల్లులకు తరలించి, 48 గంటల్లో ప్రభుత్వం రైతుల ఖాతాలో నగదు జమ చేస్తాదని తెలిపారు. విద్యాశాఖ అధికారి టి కుశలోవ దొర మాట్లాడుతూ వాష్ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా పాఠశాలల అభివృద్ధికి 10 శాతం నిధులను కడితే, 90 శాతం చలం క్రి నిధులతో వాష్ సంస్థ ద్వారా పనులు పూర్తి చేస్తారన్నారు. పంచాయతీరాజ్ అధికారి మోహన్ సాయి మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్ల నిమిత్తం 18 పనులకు గాను 7.55 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఆ పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కొన్ని శాఖల అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోతే చర్యలు తప్పవని శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, తాసిల్దార్ సుస్వాగతం, ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీలు బొరుసు నాగమణి, స్వర్ణకుమారి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సెక్రటరీలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

### సమీకృత సాగు బాట..

# రైతులకు లాభాల మేట



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమీకృత వ్యవసాయ సాగు పద్ధతులను అనుసరించి సేద్యం చేయడం వలన ఆశించిన స్థాయిలో లాభం చేకూరుతుందని కాకినాడ జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎన్.విజయ కుమార్ రైతులకు సూచించారు. జిల్లాలోని ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం, కత్తిపూడి గ్రామాల్లో మండల వ్యవసాయశాఖ అధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రైతులతో కలసి వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కత్తిపూడి రైతులతో విజయ కుమార్ మాట్లాడారు. సమీకృత వ్యవసాయ పద్ధతుల్లో పలు రకాల పంటల సాగు ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని ఆయన వివరించారు. సమీకృత వ్యవసాౕం (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ / ఇంటిగ్రేటెడ్ ప్రొడక్షన్ / ఇంటిగ్రేటెడ్ ఫామ్ మేనేజ్ మెంట్) అనేది మొత్తం వ్యవసాయ నిర్వహణ వ్యవస్థ. ఇది వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత, పరిమాణంలో రాజీ పడకుండా మరింత సుస్థిరమైన వ్యవసాయాన్ని అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. సమీకృత వ్యవసాయం ఒక నిర్దిష్టమైన స్థలం, పరిస్థితికి అనుగుణంగా సంప్రదాయ పద్ధతులతో ఆధునిక సాధనాలు, సాంకేతికతలను మిళితం చేస్తుంది. ఈ సమీకృత వ్యవసాయ విధానంలో తరచుగా అనేక విభిన్న సాగు పద్ధతులను అనుసరించి సేద్యం చేసి పంటల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవచ్చని తద్వారా సాధారణ వ్యవసాయ సాగు విధానంలో కన్న మిన్నగా సమీకృత వ్యవసాయంలో రైతులు తమ పంటల ఉత్పత్తిలో ఆశించిన లాభాలను ఆర్జించ గలుగుతారని ఆయన వివరించారు. వ్యవసాయ, పర్యావరణ వ్యవస్థల ప్రాథమిక పాత్ర, పని తీరుపై, పోషక చక్రాలపై వ్యవసాయాన్ని, దాని పర్యావరణ పరిసరాలను సంక్లిష్టంగా అనుసంధానం మొత్తంగా చూస్తే సమీకృత సేంద్రీయ విధానంపై ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నామని బుల్లిబాబు పేర్కొన్నారు. పంటలు, పొలంలో నివసించే పశువుల ఆరోగ్యం సంక్షేమంపై. నేల సంతాన ఉత్పత్తిని సంరక్షించడం మెరుగు పరచడం, జీవవైవిధ్యాన్ని నిర్వహించడం, నైతిక, సామాజిక ప్రమాణాలకు కట్టుబడి ఉండటం, అనివార్యమైన ప్రాథమిక అంశాలు. పంట సంరక్షణ అన్ని జీవ, సాంకేతిక, రసాయన పద్ధతులను పరిగణనలోకి తీసుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించడం, ఆర్థిక లాభ దాయకతను కొనసాగించడం, సామాజిక, సాంస్కృతిక అవసరాలను తీర్చడం వంటి లక్ష్యాలతో సమీకృత వ్యవసాయం జాగ్రత్తగా సమతుల్యం చేయబడు తుందని కాకినాడ జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎన్.విజయ కుమార్ రైతులకు వివరించారు. కాకినాడ జిల్లా వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎస్.బుల్లిబాబు మాట్లాడుతూ ... ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ఎరువుల వినియోగం, చీడపీడల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పడాల గాంధీ, రౌతులపూడి, శంఖవరం మండలాల ఉద్యానవనశాఖ అధికారి పి.అరుణ్ కుమార్, సిబ్బంది ప్రభాస్, చిన్నబాబు పాల్గొన్నారు.

### వేల కోట్లు అప్పులు చేసిన ఘనత

# జగన్మోహన్ రెడ్డిది

### మునుపెన్నడూ జరగని విధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి

### మండలంలో కోటి రూపాయల అభివృద్ధి పనులకు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు భూమి పూజ



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని, పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీరం చేసిందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెదురుపాక, మండల కేంద్రమైన రాయవరం, వెంటూరు గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు మండపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు భూమి పూజలు చేశారు. తొలితగా వెదురుపాక గ్రామంలో కూటమి నేతలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ముందుగా వెదురుపాక గ్రామంలో రూ.20 లక్షల తో సిసి రోడ్లు నిర్మాణానికి, రాయవరం గ్రామంలో రూ.30 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణాలకు, వెంటూరు గ్రామంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు డ్రైన్లు నిర్మాణాలకు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుపెన్నడూ జరగని విధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా 14వ తేదీ సోమవారం నుంచి కూటమి ప్రభుత్వం పల్లెపండుగ పేరుతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, దానిలో భాగంగా బుధవారం రాయవరం మండలంలోని మూడు గ్రామాల పంచాయతీల పరిధిలో సిమెంటు రోడ్ల పనుల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించామని, గత వైసిపి ప్రభుత్వం లో ఎక్కడ ఇటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. వేల కోట్లు అప్పులు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అయితే, గ్రామాభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు దక్కిందన్నారు. ఇవన్నీ కేవలం మూడు నెలల కాలంలోనే సాధ్యపడ్డాయని భవిష్యత్తులో రాష్ట్రంలో ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే వేగుళ్ళ తెలియజేశారు. ఉపాధి నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, గ్రామాలలో మంజూరైన మినీ గోకులం షెడ్లను నిర్ణీత వ్యవదిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ, సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఎంపీటీసీ గంటి రోజా, డి ఎల్ డిఓ ఎ.శాంతి, ఎంపీడీవో కీర్తి స్పందన కుమారి, ఎంఈఓలు వై.సూర్యనారాయణ, పి.రామలక్ష్మణ మూర్తి, ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ చైతన్యకుమారి, పిఆర్ అండ్ జేఈ వి.రామనారాయణ, ఈవోపీఆర్డి ఎమ్.శ్రీనివాస్, ఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో జె.సుధారాణి, వెలుగు ఏపిఎం నాజర్ హుస్సేన్, శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శాంతి సునీత, వార్డు మెంబర్లు తాడి రామచంద్రారెడ్డి, రాయవరం తెదేపా సీనియర్ నాయకులు వుండవల్లి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి ఎన్ ధనలక్ష్మి, సచివాలయ కార్యదర్శి ఆకుల నాగచంద్రాదేవి, మండల మాజీ ఉపాధ్యక్షులు దేవు వెంకటరాజు(శ్రీను), వల్లూరి శ్రీనివాసు, జనసేన నాయకులు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు (చిన్ని), దేవిశెట్టి కరుణ, తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుగుబంట్ల గోపికృష్ణ, బర్ల రాజు, ఇందుగమెల్లి అరుణకుమార్, పాలింగి రాజు, కేత శ్రీను, కాకరపర్తి శ్రీను, శీలం వీర్రాజు, షేక్ వలి, షేక్ అమీర్, గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో

# పోటీ చేస్తున్నా!

### మాజీ ఎంపి జి.వి హర్షకుమార్ వెల్లడి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమండ్రిలో మాజీ ఎంపి జి.వి హర్షకుమార్ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ఉభయగోదావరి జిల్లాలల కూటమి ప్రజాప్రతినిధులు సమావేశం అయి అధిష్టానం ఎవరిని అభ్యర్థిగా ఖరారు చేసినా నెగ్గించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.అది సాధ్యం కాదు అని హర్షకుమార్ అన్నారు. అంతే కాదు తాను పోటీలో ఉన్నాని నెగ్గి తీరుతామని సవాలు కూడా చేశారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా ..వారి గుండె చప్పుడును పెద్దల సభలో వినిపించడానికి తాను వస్తున్నానని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేదాకా చెప్పింది ఏమిటి..వచ్చిన తరువాత చేస్తున్నదేమిటని తనదైన శైలిలో నిలదీశారు. కక్షసాధింపు చర్యలు ఏమిటీ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో దళితుల పై జరిగిన దాడులు..అమానుషాకాండ పై ఒక్క కేసులో ఐనా రి.. ఇన్విస్టిగేషన్ చేశారా అని అన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి తప్పితే మరే అంశం లేదన్న విధంగా వ్యవహరిస్తూ అర్దం పర్దం లేని విచారణలు చేస్తున్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వ పాలనలో రద్దయిన సంక్షేమ పథకాలు ఎందుకు పునరుద్దరించడం లేదన్నారు.

### నేటికి ప్రారంభం కాని

# నూతన మద్యం దుకాణాలు

### లాటరీలో లైసెన్స్ దక్కించుకున్న యజమానులు

### షాపు ఏర్పాటుకు పంచాయతీ అనుమతులు తప్పనిసరి

### ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు






**ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన మద్యం లాటరీలో దుకాణాలను దక్కించుకున్న యజమానులు నూతన షాపులు ఏర్పాటు చేసి అమ్మకాలను సాగించాల్సి ఉంది. లైసెన్స్ పొందిన వారంతా బుధవారం నుంచి షాపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు డివిజన్ ఎటపాక మండలంలో రెండు నూతన మద్యం దుకాణాలు ఇంకా ప్రారంభం కాలేదు. ప్రభుత్వ నిబంధనల మేరకు స్కూళ్లు , కళాశాలలు , ప్రార్థనా మందిరాలు , ఆసుపత్రులకు వంద మీటర్ల దూరంలో మద్యం షాపులు ఏర్పాటు చేయాలని , లైసెన్స్ పొందిన వారంతా స్థానిక గ్రామపంచాయతీలో తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి ఉందని , అందువల్ల నూతన షాపులు ప్రారంభించి మద్యం విక్రయించడానికి ఒకట్రెండు రోజులు సమయం పట్టే అవకాశం ఉందని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు. రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలంలో కొత్త మద్యం విధానంలో భాగంగా ఇప్పటి వరకు నడుస్తున్న ప్రభుత్వ షాపులు మూతపడ్డాయి. వీటిలోని సరకును వ్యాపార సమయం ముగిసిన తర్వాత చింతూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ ఇంద్రజిత్ నేతృత్వంలో మద్యం డిపోల అధికారులు , సిబ్బంది లెక్కించారు. సరకును బుధవారం ఉదయం నుంచి సాయంత్రంలోగా సంబంధిత డిపోలకు చేరుస్తామని ఎక్సైజ్ సీఐ ఇంద్రజిత్ మీడియాకు తెలిపారు.

# ఎవరు ఈ దుచ్ఛర్యకి పాల్పడింది

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం దుడ్డివారి అగ్రహారం లో వినాయక మందిరం నిర్మించారు. ఇటీవల గణపతి నవరాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించారు. అయితే ఈ మందిరాన్ని రాత్రికి రాత్రి కూల్చేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ఆలయాన్ని రెండు రోజుల క్రితం ప్రారంభోత్సవం చేశారు.. అసలు ఏమి జరిగింది... ఎవరు కూల్చారు. తెలియాల్సి ఉంది





# విద్యుత్ సరఫరాకు అంతరాయము

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ. ఈ నెల 18 తారీకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటలకు వరకు దాక్షరమా సెక్షన్లో లో 33 /11కేవీ ద్రాక్షారామ సబ్ స్టేషన్ లో11కేవీ దాక్షారామ టౌన్ 11కేవీ హసనబాద ఫీడర్స్ మరమ్మతులు నిమిత్తం మరియు ట్రీ ట్రైమింగ్స్ నిమిత్తము విద్యుత్ని నిలుపుదల చేయనని ద్రాక్షారామ టౌన్,అన్నయ్య పేట, వెంకటాయపాలెం, భీమేశ్వర టెంపుల్, హసనా బాధ,కందులపాలెం గొల్లలచెరువు,భీమ కోసం పాలెం రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటిఇంజనీర్ కే.రత్నాలరావు తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని, రామచంద్రపురం డివిజన్, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



# నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య పరీక్షలు వాయిదా

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అక్టోబర్ 17 నుండి జరగవలసిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం 1 మరియు 3 వ సెమిస్టరు పరీక్షలు వాయిదా పడ్డాయని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున, అభ్యర్థుల అసౌకర్యానికి గురికాకుండా పరీక్షలు వాయిదా వేసినట్లు, దూరవిద్య కేంద్ర పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్ తెలియజేశారని పేర్కొన్నారు. 2 మరియు 4 సెమిస్టరు పరీక్షలు మాత్రం యధావిధిగా జరుగుతాయి అన్నారు. వాయిదా పడ్డ పరీక్షలు నవంబర్ 17 నుంచి జరుగుతాయని తెలియజేసారు.అభ్యర్థుల ఈ విషయం గమనించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.



# ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబాను రాజ్యమే హత్య చేసింది

## ప్రపంచం గర్వించదగ్గ మేధావి ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా విప్లవ జోహార్లు..ప్రజా సంఘాలు

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ. ప్రపంచం గర్వించదగ్గ మేధావి, ఆదివాసులపై రాజ్యం చేస్తున్న దమనకాండను ప్రశ్నించిన గొంతుక, పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పరితపించిన సామాజిక ఉద్యమకారుడు ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా మృతి పట్ల పిడిఎస్. పి.వై.ఎల్, ఏ.ఐ.కె. ఎమ్.ఎస్,ఐఎఫ్టియు, ప్రజా సంఘాలు విప్లవ జోహార్లతో సంతాపం తెలియజేశారు. బుధవారం నాడు ద్రాక్షారామ స్థానిక కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి స్మారక గ్రంథాలయంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్ధు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా పుట్టి అక్కడే డిగ్రీ వరకు చదువుకుని ఉన్నత చదువులు హైదరాబాద్, ఢిల్లీ యూనివర్సిటీలో పూర్తి చేశారు. అక్కడే అధ్యాపక వృత్తిని చేపట్టారు. ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన ప్రొఫెసర్



సాయిబాబా అక్టోబర్ 12న నిమ్స్ ఆసుపత్రిలో గుండె సంబంధిత సమస్యతో ప్రాణం విడిచారని తెలిపారు. ప్రో. సాయిబాబా ప్రజా సంఘాలు విప్లవ జోహార్లు తెలియజేస్తుందని అన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా నమ్ముకున్న ఆశయం కోసం, సిద్ధాంతం కోసం పనిచేసిన మడమ తిప్పన మహాయోధుడని కొనియాడారు. ప్రజలను, విద్యార్థులను ,యువతను చైతన్య పరచడమే నేరంగా భావించిన బిజెపి ప్రభుత్వం ఆయనను 10 సంవత్సరాలపాటు నాగపూర్ అండ సెల్ జైలు చీకటి గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. జైలులో ఆయన అనారోగ్యానికి గురైనప్పుడు ప్రభుత్వం వైద్యం అందించడానికి కూడా పూనుకోలేదని, చివరికి రోజుల తరబడి తిండి,తాగునీరు కూడా అందించలేదని బిజెపి ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు.చివరికి బిజెపి ప్రభుత్వం ఆయన 90 శాతం వికలాంగుడిగా ఉన్నప్పటికీ ఆయనకు బెయిలు రద్దు చేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ఆయన భారత ప్రజల స్వేచ్ఛ కోసం ప్రాణం విడిచేంత వరకు పరితపించారని,ప్రొఫెసర్ సాయిబాబాను మానసికంగా, శారీరకంగా తీవ్ర చిత్రహిం సలకు గురిచేసిన హిందుత్వ ఫాసిస్టు మోధీ ప్రభుత్వమే ఆయన మృతికి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఆయన కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు పిడిఎస్యు, పివైఎల్, ఏఐకేఎంఎస్,కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు చింతా రాజారెడ్డి, పి.వై. ఎల్ నాయకులు అంబటి కృష్ణ, జై భీమ్ సంక్షేమ సంఘం గుబ్బల శ్రీను,శిరోముండనం పోరాట వేదిక నాయకులు వెంటపల్లి రామకృష్ణ,రేవు నాగేశ్వరరావు, చల్లపూడి పట్టాభి పట్టాభి,పిడిఎస్యు ఎం.శంకర్. ఆర్.భీమశంకర్, తేజ, నవీన్ తదితరులు ప్రసంగించారు పాల్గొన్నారు.

# పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపన

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం ఎ.వేమవరప్పాడు, వేమవరం, జనుపల్లి మరియు పాలగుమ్మి గ్రామాల్లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న అమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య



నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నల్లా మల్లిబాబు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు లింగోలు పండు, సర్పంచ్ వాకపల్లి వెంకటేశ్వరరావు, వాకపల్లి శ్రీనివాస్, వాకపల్లి నాయుడు, డి.బి. నారాయణ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మందకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

## - బట్టలూడదీసి బుద్ధి చెబుతాం... బుంగ సంజయ్...

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నో పోరాటాలకు స్ఫూర్తి ప్రదాత, ఉద్యమ సూరీడు కృష్ణ మాదిగ పై అనుచిత వాఖ్యలు చేస్తే మహాసేనా రాజేష్ను కనిపించిన చోటే బట్టలూడదీసి కొట్టాల్సి వస్తుందని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ హెచ్చరించారు. మండపేటలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాకినాడ లో నిర్వహించిన ఓ సమావేశంలో మహాసేనా రాజేష్ కృష్ణ మాదిగ పై అనుచిత వాఖ్యలు చేశారన్నారు. ఆయన్ను బిజ్జలదేవ్తో పోలుస్తూ కించపరిచే విధంగా మాట్లడారన్నారు. తాను గొడవకు వెళుతున్నానని తనతో గొడవకు ఎవరోస్తారంటూ కులాల మధ్య విద్వేషాలు రెచ్చ గొట్టే ప్రయత్నం చేసారనీ విమర్శించారు.ఇప్పటి వరకు కారెం శివాజీ, హర్ష కుమార్, మల్లెల వెంకట్రావు వంటి ఎందరో నేతలు వారి ఆలోచన విధానాలు మేరకు వారు నమ్మిన సిద్ధాంతంపై రాజ్యాంగ బద్దంగా పోరాటాలు చేశారే తప్పితే ఇలా రాజేష్ లా గొడవలకు ఏనాడూ ఉసిగోల్పలేదన్నారు. ఎన్నికలకు ముందు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలను తీవ్రంగా విమర్శించిన రాజేష్ ఆ తరువాత కూటమి లో చేరారన్నారు. ఆపై పిచ్చి పిచ్చి ఆలోచనలతో జన



సేన పార్టీపై అనుచిత వాఖ్యలు చేశారన్నారు. దీంతో ఇంటా బయటా తీవ్ర విమర్శలు రావడంతో ఇప్పుడేం చేయాలో పాలుపోక ఎమ్మార్పీఎస్ ఉద్యమం పైనా, మంద కృష్ణ మాదిగ పైనా వివాదాస్పద వాఖ్యలు చేస్తున్నాడన్నారు. వీటిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మూడు దశాబ్దాలుగా మాదిగలకోసం పోరాడుతున్న మహా నేత కృష్ణ మాదిగ అన్నారు. అటు వంటి వ్యక్తిపై మరోసారి తప్పుడు వాఖ్యలు చేస్తే నాలుక తెగ్గోస్తామని హెచ్చరించారు. రాజేష్ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం జాతిని పణంగా పెడుతున్నాడని మండిపడ్డారు. ఇకనైనా ఈ కుళ్లు రాజకీయాలు మానుకోవాలన్నారు. మాల మాదిగలు వర్గీకరణ ఫలాలు కోసం పోరాటాలు చేస్తున్నారే తప్పితే సమస్యలు వస్తే మాత్రం అన్నదమ్ముల్లా కలిసిపోయి పరిష్కారం చేసుకుంటున్నారన్నారు. ఇప్పుడు రాజేష్ మహాసేన ఈ సిద్ధాంతాలను పక్కన బెట్టి ఉద్యమాలు మాటున మాలలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. ఇతని మాయ మాటలు నమ్మవద్దని మాలలకు హితవు పలికారు. ఇతని తప్పుడు విధానాలు కారణంగా రాజకీయ గుర్తింపు కోల్పోయి ఇప్పుడు ఇలా వ్యవహరిస్తున్నాడు తప్పితే ఇతనిలో నీతి లేదన్నారు.

రోజుకో మాటతో రాజేష్ ఎప్పుడో విలువలు కోల్పోయాడన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పులు తెలుసుకుని కృష్ణ మాదిగకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో మాదిగల చేతిలో మహాసేనకు ఘోర పరాభావం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండ పేట 7వ వార్డు కౌన్సిలర్ సవారపు సతీష్, మండపేట నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మందపల్లి దొరబాబు, ఎమ్మార్పీ ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జంగి సుధాకర్ మాదిగ, కొన సీమ జిల్లా అధికార ప్రతినిధి మందపల్లి శ్రీనుబాబు, ఎం.ఎస్.ఎఫ్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బుంగ సునీల్ దత్, ముమ్మిడివరపు నారాయణరావు, పల్లేటి సతీష్, ముమ్మిడివరపు త్రిమూర్తులు, బుంగ లాజరు, రాయి దొరబాబు, ఇడిగిమిల్లి ప్రసాద్, డిఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆటకం కలిగిస్తే చర్యలు : ఎంఎల్ఎ

రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ : రాజోలు మండలం తాటిపాక గ్రామంలో అభివృద్ధి పనులకు ఆటకం కలిగిస్తే ఉపేక్షించేది లేదని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. బుధవారం తాటిపాకలో సర్పంచ్ కోటిపల్లి రత్నమాల అధ్యక్షతన జరిగిన పల్లె పండుగ కు ఎంఎల్ఎ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తాటిపాక గ్రామంలో డంపింగ్ యార్డ్ సమస్య, మార్కెట్ భవన నిర్మాణ సముదాయాల ఆధునికీకరణకు ఎవరైనా ఆటకం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, తాటిపాక హైస్కూల్ గ్రౌండ్ను ఆధునీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరక్టర్ జి.పెదకాపు, ఎంపిపి కేతా శ్రీనివాస్, అడబల విజయ్, పలువురు పాల్గొన్నారు.

# త్వరలోనే సమస్యని పరిష్కరిస్తా హర్దీప్ సింగ్ పూరి





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామంలో గతంలో జరిగిన "బ్లో అవుట్" కారణంగా నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించే విషయంలో ముందడుగు పడింది. ఓఎన్జిసి అధికారులు హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా నష్ట పరిహారం చెల్లించలేదన్న విషయాన్ని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధుర్ ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీని కలిసి ఇక్కడి పరిస్థితిని కూలంకషంగా వారికీ వివరించరు. ఓఎన్జిసి నుంచి వేరొకరు సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న నేపద్యంలో కొన్ని సాంకేతిక కారణాల వల్ల నష్టపరిహారం చెల్లింపు ఆలస్యమైందని, తొందరలోనే ఉప్పూడి గ్రామస్తులకు నష్టపరిహారం చెల్లించేందుకు తాను తగిన ఆదేశాలు ఇస్తానని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఎంపీ హరీష్ మధుర్ కి హామీ ఇచ్చారు.

# ఈతకోట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపాధిహామీ గ్రామ సభ

## మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలోని పలు వివరాలను ప్రజలకు వివరించిన ఎపిఓ కవిత




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం.ఉపాధి హామీ పనులపై గ్రామ సభ నిర్వాహణ మండలం పరిధిలోని ఈతకోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నాడు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జరగనున్న అభివృద్ధి పనులపై మండల ఎపీఓ కవిత అధ్యక్షతనతో గ్రామ సభ నిర్వహించారు సభ ద్వారా గ్రామంలో అనేక చోట్ల పంట చిన్న బోదెలు పలు పనులు సుమారు 75 పనులను గుర్తించినట్లు ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతు కేంద్రప్రభుత్వం యొక్క జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎవరైనా పనులు చేయటకు కార్డులు పొందుటకు సంభందించిన పత్రాలను ఫీల్డ్ అసిస్టెంట్లుకు అందజేయ్యాలన్నారు ఉపాధి నిమిత్తం పనులకు హాజరైన వారు తమ తమ పనులను సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు పని చేస్తున్న ప్రదేశంలో ఉపాధి కూలీ మరణిస్తే యాభై వేలు ఇచ్చేవారన్నారు ఆధార్ కార్డులు పట్టుకెళ్లి సచివాలయంలో ఎన్రోల్మెంట్ చేయించుకుంటే ఎవరైన హఠాత్తుగా చనిపోతే వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు అందజేస్తారని ఆమె ఉపాధి హామీ పలు వివరాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటీసి బొరుసు సీతారత్నం. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మ.బీజేపీ కొత్తపేట అసెంబ్లీకో కన్వీనర్ గంద్రోతు వీరగోవిందరావు. తెలుగు రైతు మండల అధ్యక్షులు యర్రం



శెట్టి నాగేశ్వరరావు (బుజ్జి). టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియాల రాము. జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు యర్రంశెట్టి రాంమోహన్ రావు(రాము.గ్రామ కమిటీ అధ్యక్షులు గంద్రోతు సత్తిబాబు.గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు జనిపిరెడ్డి వెంకటేశ్వరరావు. నాగిరెడ్డి లక్ష్మీనారాయణ. మార్గాన భాగ్యలక్ష్మి. మానే ప్రసాద్.రైతులు శిరిగినీడి గోవిందు. నరాలశెట్టి రామకృష్ణ. కోలపల్లి శ్రీనివాస్. ఫీల్డ్ అసిస్టెంట్ గెడ్డం వెంకటేశ్వరరావు ఉపాధి కూలీలు. సచివాలయం ఉద్యోగులు సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 'పల్లాలమ్మ' ఆలయ అభివృద్ధికి కార్యాచరణ

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం వానపల్లి పల్లాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి సిఎం ఇచ్చిన హామీ మేరకు నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఇంజినీర్లతో ఆలయ అభివృద్ధి ప్రతి పాదనలు అంచనాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 23నఉపాధి హామీ పనుల గ్రామసభల నిర్వహణ సందర్భంగా కొత్తపేట మండలం వాన పల్లి గ్రామసభకు విచ్చేసి న సిఎం




చంద్రబాబు పల్లాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారని తెలిపా రు. ఈ ఆలయ సందర్శన సందర్భంగా యాత్రికుల ప్రయోజనాల దృష్ట్యా వానపల్లి గ్రామస్తులు కోరిన విధంగా అవసరాల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఆలయానికి పార్కు, పొంగల్ షెడ్, ప్రహరి, మరుగు దొడ్లు, స్నానాలు గదుల నిర్మాణం, ఓవర్ హెడ్ ట్యాంకు తోపాటుగా తాగునీరు ఏర్పాటు, చేసింది ఆలయానికి అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తుల వసతి నిమిత్తం 10 గదులు , అంతర్గత రోడ్లు, దుకాణాల నిర్మాణం నివేదన శాల, పార్కింగ్ తోపాటు వీధి దీపాలు ఏర్పాట్లపై ప్రతి పాదించినట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. కార్య క్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ డివి.ఎల్ వి.రమేష్బాబు, అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.మదన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి వెళ్ళవలసిందే

## ఐఏఎస్ అధికారులకు క్యాట్ ఆదేశాలు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటాతో పాటు మరో నలుగురు ఐఎఎస్ అధికారులు డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఆదేశాలను పాటించాలని కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్ మంగళవారం తీర్పు చెప్పింది. ఏపీ కేడర్కు చెందిన ఐఎఎస్ లు ఆమ్రపాలి కాటా, ఎ.వాణీప్రసాద్, డి. రొనాల్డ్ రాస్, వాకాటి కరుణ, తెలంగాణ కేడర్ కు చెందిన సృజనలు ఈ నెల 9న డీఓపీటీ ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ క్యాట్ ను ఆశ్రయించారు. వేర్వేరుగా ఈ ఐదుగురు దాఖలు చేసిన పిటిషన్లపై క్యాట్ విచారించింది. ప్రజలకు సేవ చేయాలని లేదా? ఆంధ్రప్రదేశ్ లో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి ప్రాంతాలకు వెళ్లి వారికి సేవ చేయాలని లేదా? అనే వాక్యానించింది. సరిహద్దులో యుద్ధం జరుగుతున్న సమయంలో పనిచేయాలని చెబితే అక్కడ పనిచేయరా?ఇంట్లో కూర్చుని పనిచేస్తారా? అని క్యాట్ ఐఎఎస్ లను ప్రశ్నించింది.1986 బ్యాచ్ అధికారులతో ఎలా స్వాపింగ్ చేసుకుంటారని క్యాట్ ప్రశ్నించింది. గైడ్ లైన్స్ లో జూనియర్, సీనియర్ అనే తేడా లేకుం డా స్వాపింగ్ చేసుకునే వీలుందని ఐఎఎస్ కౌన్సిల్ వాదించింది. ఐఎఎస్ ల వాదన ఇదీ... ఖండేకర్ కమిటీ, డీఓపీటీ ఐదు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. అలా తీసుకోలేదని ఐఎఎస్లు వాదించారు. ఫస్ట్ పోస్టింగ్, ప్లేస్ ఆఫ్ బర్త్, అడ్రస్ ఆఫ్ మెట్రిక్యు లేషన్, హోంటౌన్, 371 డి అనే అంశాలు పరిగణన లోకి తీసుకోలేదు. ఖండేకర్ కమిటీ సిఫారసుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సిఫారసుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని ఆమ్రపాలి సహా ఐఎఎస్ ల తరపున న్యాయవాది వాదించారు. డీఓపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అయితే మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది. ఏ కేడర్ అధికారులు ఆ రాష్ట్రానికి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది.



## అట్టహాసంగా పల్లె పండుగ

### పంచాయతీ వారోత్సవాలు

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం చిన్నార్కూరు గ్రామపంచాయితీలో పల్లె పండగ - పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమము సర్పంచ్ సున్నం అభిరామ్ ఆధ్వర్యములో అట్టహాసంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాయం రంగమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో పంచాయితీ కార్యదర్శి శివ మణికంత, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరావు , నాగరాజు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో మహా అన్నదానం

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని కూనవరం గ్రామంలో ఈరోజు శ్రీ విజయ దుర్గ మాత ఆలయం వద్ద శరవన్న రాత్రులు ముగిసిన సందర్భంగా అలాగే అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ఉదయం నుంచి,పూజా కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం నుంచి మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనిఅమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు శాఖ వెంకట్రావు భవాని,కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.




## భావన్నారాయణ స్వామి దేవస్థానంలో ఆన్లైన్ సేవలు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** వేల సంవత్సరాల ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన కాకినాడ రూరల్లోని సర్పవరం భావన్నారాయణ దేవస్థానంలో తొలిసారిగా ఆన్ లైన్ సేవలు ప్రారంభమయ్యాయి. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)తో బుధవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ ఈ సేవలు ప్రారంభింపచేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఆన్లైన్ సేవలు లాంఛనంగా ప్రారంభించారు. దేవాదాయశాఖ పరిధిలో ఉన్న ఆలయాలలో సేవలు, విరాళాలు కౌంటర్, ఆన్లైన్ ద్వారా మాత్రమే నమోదు చేసుకోవాలి. ఇప్పటి వరకు ఈ ఆలయానికి ఆన్లైన్ సౌకర్యం లేదు. దీంతో ఆలయ నూతన ఈఓ చొరవతో ఆలయంలో నిర్వహించే సుదర్శన హెూమం, శుక్ల ఏకాదశి పూజ, గోపూజతో పాటు అన్నదాన విరాళాలు, ఆలయ అభివృద్ధి, గోకులం సంభందించి విరాళాల చెల్లింపులు ఇకనుండి భక్తులు దేశంలో ఎక్కడనుంచి అయినా నమోదు చేసుకొనే ప్రక్రియ ప్రారంభమైంది. దేవాదాయశాఖ అధికారిక వెబ్ సైట్ aptemples.ap.gov.inలో శ్రీ రాజ్య లక్ష్మీ సమేత భావన్నారాయణస్వామి ఆలయాన్ని ఎంపిక చేసుకొని కావలసిన సేవ లేక విరాళాలు చెల్లించాలని ఈఓ సూచించారు. అలాగే నిత్యాన్నదానం పథకం త్వరలో ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. పారదర్శకంగా విరాళాలు తీసుకునే విధానాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే నానాజీ ఆయనను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు పుల్ల శ్రీరాములు, మాజీ చైర్మన్ పుల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని దర్శించుకున్న రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన అన్నవరం శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామిని బుధవారం ఉదయం రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ కె.వెంకట రమణరెడ్డి, చీఫ్ రోలింగ్ స్టాక్ ఇంజనీర్ రమణ కుమార్ సింగల్, ట్రాక్ మెషిన్స్ చీఫ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ శేఖర్ బాబు, సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ దర్శించు కున్నారు. అన్నవరం దేవస్థానంలోనికి ప్రవేశించిన ఈ అధికార బృందానికి ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు ఎదురేగి వెళ్ళి వారికి పూల దండలను వేసి, మంగళవాయిద్యాల సంగీతంతో ఆలయ సంప్రదాయం ప్రకారం మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. వీరికి స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించారు. వేద పండితులతో ఆశీర్వచనం ఇచ్చారు. రైల్వే సిబ్బంది అందరరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వీరికి సత్యదేవుని చిత్ర పటాల జ్ఞాపికలను దేవస్థానం పర్యవేక్షకులు బలువు వాసు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది సూపర్డెంట్ రామారావు, టి.టి.ఐ. మోహన్, దేవస్థానం సిబ్బంది తలుపుల య్య, జనసేన నాయకులు గొర్లి నాగేశ్వరరావు, వట్టికోళ్ల దొరబాబు, తేటకాయల సాయి తదితరులు పాల్గొన్నారు.

### చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## స్వచ్ఛ సంకల్పంపై అవగాహన సదస్సు



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం మరియు చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ & శాంతి భద్రతల అధికారి ఆధ్వర్యంలో "స్వచ్ఛ సంకల్పం" అనే అంశంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.దుర్గాప్రసాద్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. రమేష్ విచ్చేసి,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు మరియు మద్యానికి బానిసలు కాకుండా ఉండాలని, కళాశాలలో ర్యాగింగ్కు పాల్పడకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛ సంకల్పం అనే అంశంపై మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తు కాపాడుకోవాలన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు " యువత మేలుకో -గంజాయి మానుకో", "యువత మేలుకో - రవాణా మానుకో " అనే నినాదంతో



సభ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్. ముల్లిశేఖర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్, ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు, డా.వై పద్మ, జి.హారతి, ఎస్.అప్పనమ్మ, కె.శైలజ, కె.శ్రీలక్ష్మి, కె.శ్రీదేవి, ఆర్ మౌనిక, ఎన్ రమేష్, సుభద్ర,బి.శ్రీనివాస్ మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


## అబ్దుల్ కలాం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

- కలామ్ నీ విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి
- 93వ జయంతిని ఘననివాళి



**అనకాపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక అనకాపల్లి పట్టణం పూడి మడక రోడ్డు ఎస్.వి. ఎస్. కళాశాల లో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 93వ జయంతిని ఘనంగా నిర్వహించి విద్యార్థులలో స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కె శివ శంకర్ కలమ్ చిత్రపటానికి పూలమాలవేసి సంస్థ ప్రతినిధులు, పాఠశాల సిబ్బందితో కలాంకి ఘనంగా నివాళులు అర్పించారు. శివ శంకర్ మరియు కళాశాల డైరెక్టర్ కె.మహేష్ మాట్లాడుతూ కలాం ప్రజా రాష్ట్రపతి అని ఆయన మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమని ఆయన అంకితభావం క్రమశిక్షణ నిబద్ధత మనకు ఎంతో ఆదర్శప్రాయం అని ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేసి ఆయన కలలు కన్నా భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమస్త అధ్యక్షులు కాళ్ల శివశంకర్,కళాశాల డైరెక్టర్ కె.మహేష్, సహా ఉపాధ్యాయులు శివ,ప్రదీప్ ప్రతినిధులు పి.వి కిరణ్ మై ,బి.బి.వి. ప్రసాద్,ఎస్.సుధ,యేసు రెడ్డి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లోల ఉప్పాడ తీరం



**కొత్తపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో ఉప్పాడ సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. బుధవారం ఉదయం నుండి సముద్ర కెరటాలు ఉవ్వెత్తిన ఎగసి పడుతున్నాయి. అలల తాకిడికి రక్షణగా వేసిన రాళ్లు బీచ్ రోడ్డుపైకి పడటంతో ఉప్పాడ కాకినాడ వెళ్లే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. కాకినాడ జిల్లాలో వర్షాలు లేనప్పటికీ ఉప్పాడ తీరం రాకాసి అలలుతో విరుచుకుపడుతున్నాయి. వాయుగుండం కారణంగా రెండు రోజులు పాటు అలల తాకిడి ఎక్కువగా ఉంటుందని మత్స్యకార పెద్దలు తెలిపారు. అలల తాకిడికి ఉప్పాడలో ఉన్న మాయా పట్నం, రంగంపేటలో పలు గృహాలు కోతకు గురవుతున్నాయి. అలలు తాకిడి ఎక్కువగా ఉండటంతో మత్స్యకారులు ఇప్పటికే వేటను నిలుపుదల చేశారు. కనీసం ఇలాంటి సమయంలోనైనా ప్రభుత్వం అందించవలసిన మత్స్యకార భరోసా అయినా అందిస్తే బాగుంటుందని పలువురు మత్స్యకారులు తెలుపుతున్నారు. వేట లేక అప్పులు చేసుకొని కుటుంబ పోషణ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. మేలో రావాల్సిన మత్స్యకార భరోసా నేటికీ రాలేదని కూటమి ప్రభుత్వం చేపట్టి వంద రోజులు దాటిన మత్స్యకారులను ఆదుకునే దిశగా ప్రయత్నాలు చేయకపోవడం బాధాకరమైన విషయమని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేట నిషేధ సమయంలో రావలసిన నిషేధ సొమ్మును అందివ్వాలని మత్స్యకారులు కోరుతున్నారు.

### సిహెచ్సి ఆధునికీకరణకు చర్యలు : కలెక్టర్

**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని (సిహెచ్సి) ఆధునికీకరించడంతో పాటు అవసరమైన వైద్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని కలెక్టర్ షాన్మోహన్ అన్నారు. సిహెచ్సికి కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ సిఎస్ఆర్ కింద ఏర్పాటు చేసిన ఎక్స్ రే మిషన్, ఇతర వైద్య పరికరాలను మాజీ ఎంఎల్ఎ ఎస్వీఎస్ ఎస్ఎన్.వర్మ, జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసు, కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ ప్రారం భించారు. అనంతరం సిహెచ్సికి వస్తున్న ఒపి వివరాలు, ఆసుపత్రి అవసరాలు, మరుగుదొడ్ల పరిస్థితి, తాగునీరు, ఇతర సదుపాయాలపై ఆరా తీశారు.

### పీడీఎస్ యూ ఏర్పడి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా

## ప్రగతి-శీల విద్యార్థి ఉద్యమ స్వర్ణోత్సవ సంబరం

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** అలజడి మా జీవితం.. ఆందోళన మా ఊపిరి.. తిరుగుబాటు మా వేదాంతం.. ముళ్లూ రాళ్లు అవాంతరాలు ఎన్ని ఎదురున్నా ముందు దారి మాది అన్న శ్రీశ్రీ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి నేటితో 50 ఏళ్లు నిండాయి. ఉస్మానియా ధృవతారలు జార్జి రెడ్డి, జంపాల చంద్ర శేఖర్ ప్రసాద్ రక్తతర్పనతో నిర్మాణమైన పీడీఎస్ యూ స్వర్ణోత్సవ సంబురాలు చేసుకుంటోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని లక్షలాది మంది తమ విద్యార్థి జీవితంలో ఏదో ఒకరోజున ఎక్కడో ఒక చోట పీడీఎస్ యూతో కలిసి నడిచారు. 'లక్ష్య రహిత, గమ్యారహిత చదువులొద్దు మనకు.. నిస్సారపు, నిర్జీవపు బతుకులొద్దు మనకు.. పద పద నేస్తాం! పోదాం పద శాస్త్రీయ విద్యా సాధనకై, సమసమాజ స్థాపనకై' అంటూ కదంకదం తొక్కారు. విద్యార్థుల సమస్యలపై ఉద్యమించే క్రమంలో లాఠీ దెబ్బలు తినడమేగాక జైలు గోడలను ముద్దాడారు. 'జీనాహైతో మర్ నా సీకో, కదం కదం పర్ లడ్ నా సీఖో' అంటూ జార్జి రెడ్డి ఇచ్చిన సమర నినాదం ఈ రోజు జరుగుతున్న అనేక ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. 1967 నాటి నక్సల్బరీ వసంత మేఘ గర్జన సిక్కోలు కొండలు, గోదావరి లోయ అడవులు, తెలంగాణ మాగాణాల మీదుగా పయనించి ఉస్మానియా క్యాంపస్ లో ప్రతిధ్వనించింది. అప్పటికే మతోన్మాద రొంపి, కులాధిత్యపు కంపుతో ఉస్మానియా యూనివర్సిటీ వాతావరణం కలుషితమైంది. గ్రామాల నుంచి వచ్చి చదువుకుంటున్న మొదటితరం ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులపైన అగ్రకులాధిపత్యం, మతోన్మాదం కలగలిసిన విద్యార్థి సంఘ నాయకుల దాడులు పెరిగాయి. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలోని ఫిజిక్స్ డిపార్ట్ మెంట్ లో పీజీ చేసేందుకు అడుగుపెట్టాడు. న్యూక్లియర్ ఫిజిక్స్ గోల్డ్ మెడలిస్టు సాధించిన జార్జి.. పీడీఎస్ ను స్థాపించి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడుతున్న వారిని ఎదిరించి సామాన్య విద్యార్థులకు అండగా నిలిచాడు. దీంతో క్యాంపస్ పై పట్టు కోల్పోవడంతో ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ మతోన్మాద మూకల వెన్నులో వణుకు పుట్టింది. జార్జిరెడ్డి బతికుంటే తమ ఆటలు ఇకసాగవని అనేకసార్లు హత్యా ప్రయత్నం చేసి.. చివరికి లంపెయిన్ గుండాలతో చేతులు కలిపి 1972 ఏప్రిల్ 14న దాడి చేయగా.. వీరోచితంగా ఎదిరించి అమరుడయ్యాడు. ఆయన వారసత్వాన్ని, బిగిపిడికిలి జెండాను అందుకున్న ఉస్మానియా ఇంజనీరింగ్ విద్యార్థి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్(జేసీఎస్) 1974 అక్టోబర్ 12, 13 తేదీల్లో హైదరాబాద్ సరోజిని దేవి హాల్ లో పీడీఎస్ యూ మొదటి మహాసభ నిర్వహించారు. పల్లెలే మా పాఠశాలలు - ప్రజలే మా గురువులు అనే నినాదంతో వేసవి సెలవుల్లో 'విద్యార్థులారా! గ్రామాలకు తరలండి' అని పీడీఎస్ యూ పిలుపునందుకొని వేలాది మంది విద్యార్థులకు గ్రామాలు, పల్లెలు, ఆదివాసీ గిరిజన గూడేలకు తరలివెళ్లారు. అలా వెళ్లిన విద్యార్థులే ఎంతో మంది ఆ తర్వాతి రోజుల్లో అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. పీడీఎస్ యూ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు నిత్య నిర్బంధాలను ఎదుర్కొంటుంది. ఎమర్జెన్సీ సమయంలో జేసీఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి అమరులయ్యారు. పీడీఎస్ యూ ను జెండా వెలుగులో పని చేసిన కోలా శంకర్, చేరాలు, చాంద్ పాషా, రంగవల్లి, మధుసూదన్ రాజ్, మారోజు వీరన్న, తోలెం రామారావులాంటి ఎంతో మంది రాజ్య నిర్బంధం, మతోన్మాద గుండాలు, దాయాది సంఘాల దాడుల్లో అమరత్వం పొందారు. ఉద్యమ గమనంలోనే సాంబయ్య, వరహాలు, వెంకట నారాయణ, బిక్షమయ్య, కుమారస్వామి తదితరులు మృత్యు ఒడిలోకి చేరిపోయారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా పాలకులు నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమై డబ్బు కట్టలతో విద్యను కొనుక్కునే స్థాయికి దిగజార్చారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడం లేదు. పాలకులు విద్యారంగ బాధ్యతలను పూర్తిగా తప్పుకుని




పూర్తిగా ప్రైవేట్, కార్పొరేట్ వర్గాలకు అప్పగించారు. దేశంలోని ప్రభుత్వ యూనివర్సిటీలన్ని డిగ్రీ పట్టాలిచ్చే నిరుద్యోగ కారాగారాలుగా మారిపోయాయి. ప్రైవేట్ యూనివర్సిటీలు మల్టీ నేషనల్ కంపెనీల అవసరాలను తీర్చే స్కిల్డ్ లేబర్ను ఉత్పత్తి చేస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విదేశీ యూనివర్సిటీలను కూడా రెడ్ కార్పెట్ పరిచి, దేశీయ యూనివర్సిటీలకు గ్రాంట్స్ ఇవ్వకుండ నిర్వీర్యం చేస్తోంది. మరోవైపు విద్యారంగంలో జ్యోతిష్యం, బాణమతిలాంటి సిలబస్ ను పాఠ్యాంశాల్లోకి జొప్పిస్తూ అశాస్త్రీయ భావజాలాన్ని ప్రచారం చేస్తోంది. మరోవైపు అశ్లీల చిత్రాలు, బూతు సాహిత్యం, మత్తు పదార్థాలు, డ్రగ్స్ ను అరికట్టడంలో విఫలమవుతోంది. అందుకే విద్యార్థులు ప్రశ్నించేతత్వంతో లౌకిక, ప్రజాస్వామిక, విద్యార్థి హక్కులకై దృఢంగా నిలబడాల్సిన అవసరం ఉంది. దేశంలో ప్రమాదరకంగా మారుతున్న పొలిటికల్ మాఫియా, ఫాసిజం రూపంలో ముంచుకొస్తున్న మతోన్మాదాన్ని ప్రతిఘటించాలి. నాటి ఎమర్జెన్సీ వ్యతిరేక పోరు, రమేజాబీపై అత్యాచార ఘటన పై ఆందోళనలు మొదలు, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో క్యాపిటేషన్ ఫీజులు, చంద్రబాబు హయాంలో విద్యుత్ చార్జీలు, ఇంజనీరింగ్ ఫీజుల పెంపు, వైఎస్ హయాంలో ప్రైవేట్ వర్సిటీల బిల్లుకు వ్యతిరేకంగా పీడీఎస్ యూ వీరోచిత పోరాటం చేసింది. తెలంగాణ ఉద్యమంలోని కీలక ఘట్టాలైన మిలియన్ మార్చ్, సాగరహారంలో, అన్ని యూనివర్సిటీల జేఏసీల్లో పీడీఎస్ యూ నాయకత్వం కీలక పాత్ర పోషించింది. పీడీఎస్ యూ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నెత్తురోడుతున్న గాయాల నుంచి అనేక పాఠాలు నేర్చుకుంటూ, గత ఉద్యమాల స్ఫూర్తితో ముందుకెళ్తూ భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేసుకోవాల్సిన అవసరం ఉంది. పీడీఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ అన్నారు

## సిఇఒ సర్క్యులర్ను ఉపసంహరించుకోవాలి

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** సహకార బ్యాంకు సిఇఒ ఇచ్చిన సర్క్యులర్ను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎపి స్టేట్ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకటరామయ్య, రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా విస్తృత సమావేశం కాకినాడ జిల్లా అధ్యక్షులు కడగల ఆదినారాయణ అధ్యక్షతన సహకార రంగ ఉద్యోగుల భవనంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఇఒ 7వ తేదీన ఇచ్చిన సర్క్యులర్లో 2019 తర్వాత సహకార ఉద్యోగులుగా నియమిం పబడిన వారిని తొలగించాలని, 60 సంవత్సరాల వయసు పూర్తీ అయిన వారిని తొలగించి, కోర్టు అనుమతిలేని వారు పొందిన జీతాలను తిరిగి చెల్లించాలని ఇచ్చిన ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరవధిక సమ్మెకు సిద్ధపడతామని హెచ్చరించారు. 15వతేదీ నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, అధికారులు పెట్టె జూమ్ మీటింగులు, ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్లను బహిష్కరిస్తున్నట్లు ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. 21వతేది కాకినాడ డిసిసిబి బ్యాంకు వద్దకు ఉద్యోగులందరూ హాజరయ్యి సర్క్యులర్కి వ్యతిరేకంగా జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, కోనసీమ జిల్లా అధ్యక్షులు వై.రామ చంద్రరావు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కెవివి సత్యనారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ మండల
## నూతన అధ్యక్షుడిగా రంగా శ్రీను



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు సీతానగరం గ్రామానికి చెందిన రంగా శ్రీనును నియమించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే విశ్వేశ్వర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికైన రంగ శ్రీను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మండలంలో పూర్వవైభవాన్ని తీసుకొస్తామని పేద మధ్య బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పాడ కోటరెడ్డి ఆధ్వర్యంలో ఎసివై రెడ్డి 11వ వర్ధంతి నివాళులు



- టి.కె విశ్వేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పాడ కోటరెడ్డి ఆధ్వర్యంలో ఎసివై రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా స్థానిక కోటగుమ్మం సెంటర్లో అజంతా హెూటల్ దగ్గర నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కె విశ్వేశ్వర్ రెడ్డి నగర కాంగ్రెస్ నాయకులు బెజవాడ రంగారావు,లోక శ్రీను, తాడి సూరిబాబు, వీరబాబు, గంగాచలం, ఎసివై రెడ్డి అభిమానులు పాల్గొన్నారు. టీ కె విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎసివై రెడ్డి మంచి రాజకీయాలను నిర్వహించేవారు,ఆయనను అదర్శంగా తీసుకోవాలి అని ఆయన అన్నారు.



## వర్గీకరణ చేసేది చంద్రబాబే... అందుకే కృతజ్ఞతా యాత్ర

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు,తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ
- రాజమండ్రి చేరుకున్న యాత్ర - డప్పు చప్పుళ్ళతో ర్యాలీ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గతంలోను, ఇప్పుడు కూడా ఎస్సీ వర్గీకరణ చేసేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనని అందుకే హిందూపురం నుంచి మాదిగల కృతజ్ఞతా యాత్ర చేపట్టామని ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏపీ ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ చెప్పారు.బుధవారం ఈ యాత్ర రాజమండ్రి చేరుకున్న సందర్భంగా ఆయన గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన చంద్రబాబుకు యావత్ మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలియచేస్తూ హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు ఈ



యాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీం న్యాయ ధర్మాసనం ఇచ్చిన తీర్పు భారతదేశ సామాజిక ఉద్యమాల చరిత్రలోనే గొప్ప తీర్పనికొనియాడారు. సుప్రీం ధర్మాసనం తీర్పును ఈ ఉద్యమ విజయంగా భావిస్తూ దీన్ని మాదిగ అమర వీరులకు అంకితమిస్తున్నామని పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ చెప్పారు. జగన్ వల్లమాదిగలు నష్టపోయారని, భవిష్యత్తులో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో మాదిగలకు ఒరిగేది ఏమీలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని,లిడ్ క్యాప్ ఆస్తులను పరిరక్షించాలని,ట్రైనింగ్ సెంటర్లు నిర్వహించాలని, చర్మకారుల అభివృద్ధికి తోడ్పాడాలని,ఎస్సీ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని నినాదాలు చేస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బల్లంకుల రాజు ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ళతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ ను కలిసి మాదిగల సమస్యలపై వినతిపత్రం అంద జేశారు. ఈయాత్రలో చెట్టె సుజన్ రావు, బొబ్బిలి వెంకట్రాజు, బల్లంకుల చింటూ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదుపై సమీక్ష సమావేశం

**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండల కేంద్రమైన గోకవరంలో ఈ పంట నమోదు, ఈ కేవైసీ, పీఎం కిసాన్, ఆధార్ తో లింకు అవ్వని పెండింగ్ లు, ధాన్యం కొనుగోలు, భూసార పరీక్ష పథకంలో తీసిన మట్టి నమోనాలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ సహాయకులకు ఇచ్చిన టార్గెట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ మాధవరావు పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 2024 ఖరీఫ్ పంట కాలంకు ప్రతి రైతు సేవా కేంద్రంలో ఈనెల 10వ తేదీ నుండి ప్రదర్శించిన ఈ పంటలో నమోదు చేసిన రైతులు వివరాల జాబితాను తనిఖీ చేశారు. 16వ తేదీ లోపు రైతులందరూ జాబితాను సరిచూసుకొని అభ్యంతరాలు ఉంటే గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులను సందర్శించి ఫిర్యాదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారిణి రాజరాజేశ్వరి, వ్యవసాయ ఉద్యానవన సహాయకులు పాల్గొన్నారు.

## జిజీయూలో సందడి చేసిన 'జనకే అయితే గనక' సినీబృందం



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** జనకే అయితే గనక సినిమాకు చెందిన హీరో సుహాస్, హీరోయిన్ సంకీర్తన, మరియు డైరెక్టర్ సాకేత్ బుధవారం గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు)లో తమ ప్రమోషన్ యాత్రలో భాగంగా సందడి చేశారు. క్యాంపస్‌ను సందర్శించిన సినీ బృందంతో సెల్ఫీలు తీసుకునేందుకు విద్యార్థులు పోటీ పడ్డారు.హీరో సుహాస్ విద్యార్థులతో కలిసి డాన్స్ చేసి మరింత ఉత్సాహం నింపారు.

**సినీ బృందం వ్యాఖ్యలు:**

హీరో సుహాస్ మరియు హీరోయిన్ సంకీర్తన మాట్లాడుతూ, అక్టోబర్ 12న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తోందని, ఇది ఒక వినోదభరిత చిత్రం అని, ప్రతి ఒక్కరూ తప్పక చూడాలని అన్నారు. డైరెక్టర్ సాకేత్ తన ఇంజనీరింగ్ విద్యార్థి నుండి సినీ డైరెక్టర్గా మారిన ప్రయాణం గురించి వివరించారు. ఈ సినిమాను చూస్తే ప్రేక్షకులు నవ్వుతూ



ఇంటికి వెళతారని, ఇది పూర్తిగా వినోదం పంచే చిత్రం అని అన్నారు. సినిమా విజయ యాత్ర కార్యక్రమం నిర్వహించేందుకు అవకాశం కల్పించిన జిజియు ఛాన్సలర్ కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్య రాజు)కి మరియు ప్రోఛాన్సలర్ కే. శశికిరణ్ వర్మకి హీరో సుహాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## నాగేశ్వరరావుకి ఊపిరి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పౌరసన్మానం

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత రెడ్డి నాగేశ్వరరావుకు ఊపిరి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మధురపూడి గ్రామస్తుల చే పౌర సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం మధురపూడి పాఠశాలలో ఊపిరి స్వచ్ఛంద సేవసంస్థ అధినేత ఆడారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యం లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత నాగేశ్వరరావు సేవలను కొనియాడుతూ పూల మాలలు వేసి సాల్వతో ఘనంగా సత్కరిస్తూ జ్ఞాపికను అందజేసి పౌర సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం నాగేశ్వరరావు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ మధురపూడి గ్రామ ప్రజలు, తోటి ఉపాధ్యాయ సిబ్బంది అందించిన సహాయ సహకారాలు, ఆదరాభిమానాలు తన జీవితంలో మరువలేని వన్నారు. ఈ కార్యక్రమంలో ఊపిరి స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత ఆడారి లక్ష్మీనారాయణ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మేడిశెట్టి పద్మ, వైఎస్ఆర్సిపి నాయకులు గణేశుల నాగేశ్వరరావు, గ్రామస్తులు బత్తిన సత్తిబాబు, కనీసం



మాణిక్యాలరావు, తిరుమలనాధుని సాయి ప్రసాద్ రెడ్డి, ఆకుల శ్రీనివాసరావు, తిరుమలనాధుని పెద్దకాపు గ్రామస్తులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ ఎ.పి.జే అబ్దుల్ కలాం జయంతిలో
## మెగా రక్తదాన శిబిరం






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మనం ఫౌండేషన్, మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ ఎ.పి.జే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని రాజమండ్రిలో సంజీవని బ్లడ్ బ్యాంక్ లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.పలువురు రక్తదాతలు స్వఛంధంగా సంజీవని బ్లడ్ బ్యాంక్ కి వచ్చి బ్లడ్ డోనేట్ చేయడం జరిగింది.అనంతరం డాక్టర్ పెంటగట్ల మణికుమార్‌కు రెండు డాక్టరేట్లు వచ్చిన సందర్భంగా అభినందనసభ ఏర్పాటు చేసి వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, సంజీవని బ్లడ్ బ్యాంక్ వారు డాక్టర్ పెంటగట్ల మణికుమార్‌ను సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కడప జిల్లా నుండి మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి పాల్గొన్ని రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒకరి రక్త దానం మరొకరికి ప్రాణం -రక్తదానం చేయండి ప్రాణాన్ని కాపాడండి. రక్తదానం చేయడం ద్వారా ఒకరి జీవితం కాపాడగలమని యువత స్వచ్ఛందంగా రక్తదానం చెయ్యాలని అన్నారు. డాక్టర్ పెంటగట్ల మణికుమార్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నవారు ప్రతి మూడు నెలలకోకసారి రక్తదానం చేయవచ్చునని తద్వారా ఆరోగ్యవంతులుగా ఉండడమే కాకుండా ఉత్సవంతులుగా పనిచేస్తారని అన్నరు . ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు లోకా మల్లిబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ అధికార ప్రతినిధి కాళ్ళురి కృష్ణ మెహన్, మణి అన్న బ్లడ్ ఆర్మీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు పల్ల కుమార్ స్వామి యాదవ్,షేక్ తన్విర్ రాఫి,గంగావరపు వల్లి కృష్ణ, నాగులపాటి సుబ్రహ్మణ్యం,లలిత బ్లడ్ డోనార్స్ ఫౌండర్ ప్రసాద్ యాదవ్,లీడర్ బాబి,కుండా కృపవరం, మద్దిరెడ్డి రాంబాబు,కోడి కిషోర్, జాన్సన్,కోరుకోండ జాన్, సంజీవిని బ్లడ్ బ్యాంక్ ప్రకాష్, సత్యానారాయణ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపూడి గ్రామానికి తక్కువ ఉపాధిహామీ పథకం
## నిధులు కేటాయించడంపై సర్పంచ్ అసంతృప్తి

**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పి.గన్నవరం మండలం స్థానిక బెల్లంపూడి గ్రామానికి కేంద్రం మంజూరు చేసిన ఉపాధి హామీ పథకం నిధులు తక్కువుగా కేటాయించడంపై బెల్లంపూడి గ్రామ సర్పంచ్ బండి మహాలక్ష్మి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. బుధవారం పల్లె పండగ-పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బెల్లంపూడి గ్రామంలోని సీసీ రోడ్లు శంకుస్థాపనకు విచ్చేసిన పి.గన్నవరం ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ వద్ద గ్రామానికి ఇతర పంచాయితీలతో పోలిస్తే తక్కువ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేయడంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, గ్రామానికి నిధులను పెంచాలని వినతి పత్రాన్ని అందచేసారు.అన్ని పంచాయితీలకు సమానంగా ఉపాధి హామీ పథకం నిధులు కేటాయించాలని ,జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని ఎంఎల్ఏ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పి.గన్నవరం మండలం పంచాయితీ ఇంజినీర్ మరియు డీ ఈ ఈ బెల్లంపూడి గ్రామానికి రూ.5 లక్షలు నిధులు ఎమ్మెల్యే



కేటాయించమన్నారని చెప్పడంతో, మరీ అంత తక్కువ నిధులు కేటాయించడం ఏమిటని జే.ఈ.,డీ.ఈ ఈ ను ప్రశ్నిస్తే మరో 2 లక్షల రూపాయల నిధులు కేటాయించి, ప్రతిపాదనలు పంపి,మొత్తం రూ.7 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని సర్పంచ్ చెప్పారు.గ్రామ సభ లో 14 వర్క్ లు గుర్తించడం జరిగిందని,వీటిలో ప్రధానంగా గ్రామంలోని శివాలయం కాలనీలో డ్రైనేజ్ నిర్మాణం, తాడాలవారి పాలెం ,హరిజన పేట,ఎం.డి పేట వద్ద సీసీ రోడ్లు నిర్మాణం చేయవలసి ఉందని,ప్రస్తుతం కేటాయించిన రూ.7 లక్షల రూపాయల నిధులు ఏమాత్రం సరిపోవని,పి.గన్నవరం మండలం లోని 21పంచాయితీలకు రూ .3 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని ,సగటున ఒక్కొక్క గ్రామ పంచాయితీ కి రూ.20 లక్షలు నుండి 30 లక్షలు కేటాయించవలిసి ఉండగా, బెల్లంపూడి గ్రామానికి మాత్రం రూ.7 లక్షల నిధులు మాత్రమే కేటాయించారని చెప్పారు. గ్రామంలోని శివాలయం కాలనీలో డ్రైనేజ్ సౌకర్యం లేకపోవడం వలన గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఈ విడతలో పి.గన్నవరం మండలానికి మంజూరైన రూ.3 కోట్ల రూపాయల నిధులతో ,బెల్లంపూడి గ్రామానికి ఇప్పుడు మంజురు చేసిన రూ.7లక్షల నిధులతో పాటు మరో రూ.25 లక్షల నిధులను గ్రామంలో డ్రైన్ లు మరియు సీ.సీ రోడ్లు నిర్మాణం కోసం మంజూరు చేయవలిసిందిగా ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ కి గ్రామ సర్పంచ్ బండి మహాలక్ష్మి వినతి పత్రం ద్వారా విన్నవించారు.

### ప్రజలందరూ ఉచిత జాతీయ న్యాయ సహాయం కోసం
## టోల్ ఫ్రీ నెం:15100కు సంప్రదించాలి

- పారాలీగల్ వాలంటీర్స్ పిలుపు

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజలందరూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) ద్వారా ఉచిత న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100కు సంప్రదించాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్, రంపచోడవరం మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ తెల్లంశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్, రంపచోవరం మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ తెల్లంశేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతా రామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల



పరిధిలోని దేవీ పట్నం తహశీల్దార్ కార్యాలయంలో, ఎంపిడివో కార్యాలయంలో, ఇందుకూరు పేట పోస్ట్ అఫీస్ లో మరియు దేవిపట్నం పోలీస్ స్టేషన్లో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) గోడపత్రికలు అవిష్కరించి అనంతరం కార్యాలయాలలో గోడలకు అతికించడం జరిగిందన్నారు.అందరికీ అందుబాటులో న్యాయానికై కృషి చేస్తుందన్నారు. కావున ప్రజలందరూ ఉచిత న్యాయ సహాయం కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అన్నారు.అలాగే ఆన్లైన్ ద్వారా దరఖాస్తుకై www.nalsa.gov.in సంప్రదించా లన్నారు.ప్రజలందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల న్యాయ సేవా ధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్స్ యలగాడ నాగేశ్వరావు, కారం రామన్న దొర తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రపంచ అనస్థీషియా
## డాక్టర్ల దినోత్సవ వేడుకలు

- ప్రాణాలు సైతం లెక్కచేయని వారు అనస్థీషియా వైద్యులు
- ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివరామకృష్ణప్రసాద్




**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచ అనస్థీషియా డాక్టర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్ లో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో పట్టణంలో ఉన్న అనస్థీషియా డాక్టర్లందరూ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటిరెడ్డి చరవాణిలో మాట్లాడుతూ భద్రాచలంలోని అనస్థీషియా డాక్టర్లు , భద్రాచలంలోని ప్రజలు ఆయురా రోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ సర్జరీలు జరిగేటప్పుడు అనస్థీషియా డాక్టర్ల యొక్క ప్రాముఖ్యత , వారి విలువైన సేవలు గురించి కొనియాడారు. డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ అనస్థీషియా రంగంలోని వైద్యులు ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లోని వారి యొక్క వెలకట్టలేని పాత్ర గురించి గుర్తు చేశారు. డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ ఆంగ్ల అక్షరమాలలో ఏ మొదటి వరసలో ఎలా ఉంటుందో , ప్రపంచంలోని అనస్థీషియా వైద్యులు మొదటి వరసలో ఉండి మానవాళికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. డాక్టర్ శివరామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోని డాక్టర్స్ అందరి యొక్క ఆయువు ప్రామాణాలతో పోలిస్తే అనస్థీషియా వైద్యులు తొందరగా మృత్యువాత పడుతున్నా కానీ , మానవాళి క్షేమం కోసం తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పాటుపడుతున్న అనస్థీషియా వైద్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్ భద్రాచలంలోని అనస్థీషియా వైద్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా వైద్యులు అబ్దుల్ లతీఫ్ , నిఖిత , రమేష్ చంద్ర , లోకేష్ , మల్లేష్ , శివరామకృష్ణప్రసాద్ , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు , సిటీ స్టైల్ జిమ్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# డెనిమ్ షార్ట్ లో అందాల ఈషా

తెలుగు అమ్మాయి అయినప్పటికీ, తన అందంతోనూ, టాలెంట్ తోనూ ఆమె తమిళం సహా ఇతర భాషల్లో కూడా అవకాశాలు అందుకుంటోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుకుగా ఉండే నటి ఈషా రెబ్బా, తాజాగా షేర్ చేసిన ఫోటోలు మరోసారి అభిమానులను ఆకట్టుకున్నాయి. Me and my warm mirror vibes అంటూ క్యాప్షన్ పెట్టిన ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఫోటోల్లో ఈషా సింపుల్ టీషర్ట్, డెనిమ్ షార్ట్ ధరించి, తన ఫిట్‌నెస్ పై కృషిని స్పష్టంగా చూపి స్తున్నారు. ఆ మధ్య జిమ్ లో వర్కౌట్స్ చేసిన తర్వాత తీసిన కొన్ని ఫొటోలు బాగా వైరల్ అయిన విషయం తెలిసిందే. ఫోటోలలో ఆమె ముఖంపై చెమట కనబడటం, ఫిట్ గా ఉండేందుకు ఆమె ఎంత కష్టపడుతున్నారో చెప్పకనే చెబుతోంది. ఇక ఇప్పుడు అమ్మడు మరోసారి ఆ రేంజ్ లో లెగ్స్ అందాలతో షాక్ అయ్యేలా స్టిల్ ఇచ్చింది. ఈషా తన అందంతో పాటు ఫిట్‌నెస్ విషయంలో కూడా ఎంతో కసరత్తులు చేస్తోంది. తెలుగు అమ్మాయి అయినప్పటికీ, తన అందంతోనూ, టాలెంట్ తోనూ ఆమె తమిళం సహా ఇతర భాషల్లో కూడా అవకాశాలు అందుకుంటోంది. వెబ్ సిరీస్ లలో నటిస్తూ కొత్త అవెన్యూస్ ను అన్వేషిస్తోంది. అయితే మంచి కాంటెంట్ ఉన్న క్యారెక్టర్ దొరికితే గ్లామరస్ పాత్రలు చేయడానికి ఇబ్బంది లేదని అమ్మడు గతంలోనే క్లారిటీ ఇచ్చింది. ఇక ఇప్పుడు ఫోటోలతో స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. ఈషా ఆమధ్య "దయా" అనే వెబ్ సిరీస్ లో డీ గ్లామర్ లుక్ లో కనిపించి ప్రశంసలు అందుకుంది. అందులో నిండు గర్భిణిగా నటించి, తన నటనలో ఉన్న వైవిధ్యాన్ని మరోసారి నిరూ పిం చుకుంది. ఇక ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఈషా రెగ్యులర్ గా ఫోటోలను షేర్ చేస్తూ, అభి మానులను మరింత దగ్గరగా చేసు కుంటుంది. ఈ సారి న్యూ లుక్ లో ఆమె సింప్లి సిటీతో పాటు, ఫిట్ నెస్ పై ఉన్న ప్రే మను కూడా మరోసారి నిరూపించింది.






# చిన్న హీరోతో సమంతప్రయోగమే..

ఇప్పుడు ఆమె నటించిన 'సీటాడెల్: హనీ బన్నీ' మాత్రం స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది. టాలీవుడ్‌లో స్టార్‌డమ్‌ను అందుకుని నేషనల్ వైడ్‌గా ఫాలోయింగ్‌తో పాటు మార్కెట్ పరంగా ఎఫెక్ట్‌ను చూపించిన హీరోయిన్లు చాలా తక్కువ మందే ఉన్నారు. అలాంటి వారిలో టాలెంటెడ్ లేడీ సమంత రూత్ ప్రభు ఒకరు. చూపు తిప్పుకోకుండా చేసే అందంతో పాటు మైమరపించే నటనతో మెప్పించిన ఈ భామ.. స్టార్‌గా మారిన తర్వాత మరింతగా దూసుకెళ్లింది. సమంత రూత్ ప్రభు చాలా కాలం పాటు ఏకధాటిగా సినిమాలు చేస్తూ వచ్చింది. అయితే, ఈ మధ్య కాలంలో మాత్రం ఆమె సెలెక్టెడ్‌గానే స్క్రిప్టులను ఎంపిక చేసుకుంటోంది. మరీ ముఖ్యంగా ఈ బడా హీరోయిన్ లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తోంది. చివరిగా సమంత 'ఖుషి' వచ్చి మెప్పించింది. ఈ చిత్రం ఆశించిన రీతిలో విజయాన్ని అందుకోకపోవడంతో ఆమెకు నిరాశే ఎదురైంది. ప్రస్తుతం సమంత రూత్ ప్రభు మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతోన్న సంగతి తెలిసిందే. ఈ కారణంగానే సినిమాలు కూడా నెమ్మదిగా చేస్తోంది. ఇప్పుడు ఆమె నటించిన 'సీటాడెల్: హనీ బన్నీ' మాత్రం స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది. ఇటీవలే సమంత రూత్ ప్రభు 'ట్రలాల మూవింగ్ పిక్చర్స్' అనే ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించింది. తద్వారా నిర్మాతగా బిజీ అయ్యేందుకు రెడీ అవుతున్నట్లు తెలిపింది. 'ఖుషి' తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న సమంత రూత్ ప్రభు తన సొంత బ్యానర్‌లోనే 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించింది. ఇందులో ఆమె లీడ్ రోల్ కూడా చేయబోతున్నట్లు వెల్లడించింది. దీనితో పాటు సమంత ఇప్పుడు మరో చిత్రాన్ని కూడా నటిస్తూ నిర్మించబోతున్నట్లు తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన చర్చలు కూడా ముగిసినట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందట. సమంత రూత్ ప్రభు హీరోయిన్‌గా నటించబోయే కొత్త సినిమాలో టాలీవుడ్ టాలెంటెడ్ యంగ్ యాక్టర్ ప్రియదర్శి హీరోగా నటించబోతున్నాడట. ఇందులో వీళ్లిద్దరూ జంటగా చేసే సందడి ఎంతగానో ఆకట్టుకునే విధంగా ఉంటుందని తెలిసింది. ఇక, ఈ చిత్రం రొమాంటిక్ ఫన్ ఎంటర్‌ట్రైనర్‌గా తెరకెక్కనుందని అంటున్నారు. దీంతో ఈ కాంబోపై అప్పుడే అందరిలోనూ అంచనాలు ఏర్పడు తున్నాయి. ప్రియదర్శి - సమంత రూత్ ప్రభు కాంబినేషన్‌లో రాబోతున్న ఈ చిత్రాన్ని కొత్త దర్శకుడు రూపొందించబోతున్నాడట.

దీన్ని తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో సైతం తెరకెక్కిస్తారనే టాక్ వినిపిస్తోంది. వీళ్లిద్దరితో పాటు ఈ చిత్రంలో ఎంతో మంది పేరున్న నటనటులు భాగం కాబోతున్నారని సమాచారం.






# మోక్షజ్ఞ కోసం ఆ సీనియర్ నే దించుతున్నారా?

కొంత మంది వెటరన్ నటీమణుల పేర్లను పరిశీలించి చివరిగా శోభన అయితే పర్ఫెక్ట్ గా సూటవుతారని ఆమెని సంప్రదించారుట. నందమూరి నట వారసుడు బాలయ్య తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ ఖరారైన సంగతి తెలిసిందే. ప్రశాంత్ వర్మ లాంచింగ్ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రస్తుతం వర్మ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లోనే బిజీగా ఉన్నాడు. బాలయ్య ఏరి కోరి మరీ ప్రశాంత్ వర్మని ఎంతో నమ్మకంతో తీసుకున్నారు. ఇప్పుడా నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత వర్మపై ఉంది. దీంతో ప్రశాంత్ వర్మ ప్రాజెక్ట్ విషయంలో ఎంతో పకడ్బందీగా వ్యవహరిస్తున్నాడు. నటీనటులు దగ్గర నుంచి సాంకేతిక నిపుణుల వరకూ అంతా ది బెస్ట్ అందించే వారిని తీసుకుంటు న్నాడు. ఈ నేపథ్యంలో తాజాగా సినిమాకి సంబంధించి ఓ అప్ డేట్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో మోక్షజ్ఞ తల్లి పాత్ర అత్యంత కీలకమైనదిట. దీంతో ఆ పాత్రకు బాగా పేరున్న సీరియర్ నటి అయితే బాగుంటుందని కొన్ని రోజులుగా తర్జన భర్జన పడుతున్నాడు. ఈ విషయాన్ని బాలయ్య దృష్టికి కూడా తీసుకెళ్లాడుట. కొంత మంది వెటరన్ నటీమణుల పేర్లను పరిశీలించి చివరిగా శోభన అయితే పర్ఫెక్ట్ గా సూటవుతారని ఆమెని సంప్రదించారుట. ఇటీవల రిలీజ్ అయిన కల్కి 2898లో కూడా శోభన నటించారు. ఆమె చాలా గ్యాప్ తర్వాత చేసిన చిత్రమిది. ఆ రకంగా ఆమె మరోసారి పాన్ ఇండియాలో ఓ వెలుగు వెలిగారు. ఈ నేపథ్యంలో శోభన అయితే అన్ని రకాలు గా కలిసొస్తుందని భావించి ఆమెని లాక్ చేసినట్లు సమాచారం. ఆమెను సంప్రదించడంతో పాజిటివ్ గా స్పందించారుట. బాలయ్యతో శోభన కొన్ని సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. 'నారి నారి నడుమ మురారి', 'మువ్వ గోపాలుడు' వంటి సినిమాల్లో శోభన నటించారు. అలా అప్పుడు బాలయ్య తో ఇప్పుడు తనయుడితో శోభన తెరను పంచుకుంటున్నారు. ఒకవేళ శోభన ఒప్పు కోకపోతే గనుక ఆప్షన్ గా సిమ్రాన్ ని కూడా అనుకున్నారుట. సిమ్రాన్ -బాలయ్య కాంబినేషన్ లో వచ్చిన సినిమాల గురించి తెలిసిందే.




# అన్ ఫిట్.. నాన్ ప్లేయింగ్ టీమ్ ఇండియా కెప్టెన్..

ఆస్ట్రేలియాతో టి20 ప్రపంచ కప్ మ్యాచ్.. చివరి ఓవర్లో 14 పరుగులు చేయాలి... క్రీజులో కెప్టెన్.. మొదటి బంతి వేసింది ప్రత్యర్థి బౌలర్.. షాట్ ఆడలేకపోయింది భారత కెప్టెన్.. కానీ, సింగిల్ తీసింది. అవతలి బ్యాటర్ ఎలాంటి వారనేది కాదు.. చివరి ఓవర్లో 14 పరుగులు చేయాల్సి ఉండగా.. సెమీఫైనల్స్ కు చేరాలంటే కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్ లో కెప్టెన్ అయి ఉండీ.. బాధ్యత తీసుకోకుండా సింగిల్ తీయడం ఏమిటి..? గెలుపో ఓటమో కెప్టెన్ కాబట్టి బాధ్యత అంతా తీసుకుంటే సరిపోయేది. కానీ, ఆమె చేసిన ఒక్క తప్పునకు టీమ్ భారీ మూల్యం చెల్లించుకుంది. చెలరేగి బంతులేసిన ప్రత్యర్థి బౌలర్ మొత్తం నాలుగు వికెట్లు (రెండు రనౌట్లు సహా) పడగొట్టి తమ జట్టును గెలిపించుకుంది. ఈ మధ్యలో కెప్టెన్ మరో సింగిల్ (మూడో బంతికి) తీయడం గమనార్హం. హర్మన్ హార్ గయా.. ప్రస్తుతం జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా లీగ్ దశలోనే ఇంటి ముఖం పట్టిన సంగతి తెలిసిందే. అయితే, తొలుత అంతగా బలమైనది ఏమీ కానీ న్యూజిలాండ్ చేతిలో ఓడిపోవడం దెబ్బకొట్టింది. మధ్యలో శ్రీలంక, పాకిస్థాన్ పై గెలిచినా చివరి లీగ్ మ్యాచ్ లో బలమైన ఆస్ట్రేలియా మీద ఓడిపోవడంతో ఇంటికి వచ్చేసింది. అయితే, ఆస్ట్రేలియాతో మ్యాచ్ లో కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ ఆడిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. వాస్తవానికి హర్మన్ అర్ధ సెంచరీ చేసినా ఈ మ్యాచ్ చివరి ఓవర్లో ఆమె పూర్తిగా స్ట్రయికింగ్ తీసుకోలేదు. 14 పరుగులు చేయాల్సి ఉండగా మొదటి బంతికే సింగిల్ తీసి దీప్తి శర్మకు స్ట్రయికింగ్ ఇచ్చింది. దీంతో సోషల్ మీడియాలో హర్మన్ పై ట్రోలింగ్ నడిచింది. ఇప్పుడు ఆమె కెప్టెన్సీ ఊడే ప్రమాదం పొంచి ఉంది. హర్మన్ అన్ ఫిట్ అప్పుడెప్పుడో 170 పరుగులు చేయడం తప్ప ఇటీవలి కాలంలో హర్మన్ ప్రీత్ నిలకడగా ఆడింది లేదు. దీంతో త్వరలోనే బీసీసీఐ.. జట్టు ప్రధాన కోచ్ అమోల్ మజుందార్, సెలక్షన్ కమిటీతో సమావేశమై హర్మన్ కొనసాగింపుపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. టి20 ప్రపంచ కప్ లో వైఫల్యం, హర్మన్ నాయకత్వంపై విమర్శలతో బీసీసీఐ కొత్త కెప్టెన్ గురించి ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. హర్మన్ పై వేటే వేయకున్నా.. జట్టులో మార్పులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని బీసీసీఐ బలంగా నమ్ముతోందట. దీనికోసమే కోచ్, సెలక్షన్ కమిటీతో చర్చించనుందట. కాగా, కొత్త కెప్టెన్ గా వైస్ కెప్టెన్ స్మృతీ మంధాన, డాషింగ్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ పేర్లు బాగా వినిపిస్తున్నాయి. హైదరాబాదీ, మాజీ కెప్టెన్ మిథాలీరాజ్ మాత్రం స్మృతీ కంటే రోడ్రిగ్స్ వైపే మొగ్గుతోంది. 24 ఏళ్లే కావడం..మిడిలార్డర్ లో దూకుడుగా ఆడగలగడమే దీనికి కారణం.





# అప్పుడు కోహ్లి.. ఇప్పుడు రోహిత్.. ఒకే కారణంతో జట్టుకు దూరం

ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్స్ కు చేరడం టీమ్ ఇండియాకు పెద్ద కష్టమేం కాదు కానీ.. పరిస్థితులు అన్నీ ఇలానే ఉంటాయని ఏమీ లేదు కదా. నాలుగు నెలల కిందట జరిగిన టి20 ప్రపంచ కప్ ను కైవసం చేసుకున్న టీమ్ ఇండియా ప్రస్తుతం ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ వేటలో ఉంది. గత రెండుసార్లు వరుసగా ఫైనల్స్ కు వెళ్లిన మన జట్టు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలైంది. ఈసారి ఎలాగైనా చాంపియన్ షిప్ గెలవాలనే పట్టుదలతో ఉంది. ఆ క్రమంలో ఇప్పటికే పాయింట్ల పట్టికలో టాప్ లో నిలిచింది. 11 మ్యాచ్ లు ఆడి 8 గెలిచి 2 ఓడింది. ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొత్తం 98 పాయింట్లు 74.24 శాతం విజయాలతో అందరి కంటే ముందుంది. తర్వాతి స్థానంలోని ఆస్ట్రేలియా 12 మ్యాచ్ లలో 8 విజయాలు, మూడు ఓటములు, 1 డ్రాతో 90 పాయింట్లు, 62.50 శాతం విజయాలతో ఉంది. ఫైనల్స్ చేరడం ఖాయమే కానీ.. ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్స్ కు చేరడం టీమ్ ఇండియాకు పెద్ద కష్టమేం కాదు కానీ.. పరిస్థితులు అన్నీ ఇలానే ఉంటాయని ఏమీ లేదు కదా. ఈ నెల 16 నుంచి న్యూజిలాండ్ తో మూడు టెస్టుల సిరీస్ మొదలు కానుంది. దీనిని క్లీన్ స్వీప్ చేయాలి. కివీస్ అంత తేలిగ్గా తలగ్గొద్దు. ఇక ఆ వెంటనే ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాల్సి ఉంది. 32 ఏళ్ల తర్వాత ఆసీస్ తో ఐదు మ్యాచ్ ల సుదీర్ఘ టెస్టు సిరీస్ జరగనుంది. గత రెండు సిరీస్ లను భారత్ కు కోల్పోయింది ఆస్ట్రేలియా. ఈసారి మాత్రం కచ్చితంగా గెలవాలనే పట్టుదలతో ఉంది. మొత్తమ్మీద ఆ 8 టెస్టుల్లో భారత్ నాలుగు లేదా ఐదు గెలవాలి. అప్పుడే ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్స్ చేరడం ఖాయం అవుతుంది. అయితే, కివీస్ పై మూడుకు మూడు గెలిచినా ఆస్ట్రేలియాలో ఒకటి, రెండు విజయాలు సాధించాలి. రోహిత్ దూరం.. ఒక మ్యాచ్ కా? రెండింటికా? టి20లకు గుడ్ బై చెప్పి టెస్టు, వన్డేలకు కెప్టెన్ గా కొనసాగుతున్న రోహిత్ శర్మ ఆస్ట్రేలియా టూర్ లో భారత్ ను నడిపించాల్సి ఉంది. నవంబరులో ఈ సిరీస్ మొదలుకానుంది. అయితే, రోహిత్ సిరీస్ ప్రారంభ మ్యాచ్ లకు దూరం కానున్నాడని కథనాలు వస్తు న్నాయి. తొలి మ్యాచ్ లో అతడు పాల్గొనడని చెబు తున్నారు. రెండో టెస్టుకూ అందుబాటులో ఉండడం కష్టమే అంటున్నారు. దీంతోనే స్టార్ పేసర్ బుమ్రాను న్యూజిలాండ్ తో సిరీస్ కు వైస్ కెప్టెన్ గా ప్రక టించారు. వాస్తవానికి స్వదేశంలో సిరీస్ లకు వైస్ కెప్టెన్ల ప్రకటన ఉండదు. అయితే, ఆస్ట్రేలియాతో ప్రా రంభ టెస్టులకు రోహిత్ దూరంగా ఉంటున్నందున.. కెప్టెన్సీపై అవగాహన కోసం బుమ్రాను వైస్ కెప్టెన్ ను చేశారు. కారణం ఇదే రోహిత్ జట్టుకు దూరంగా ఉండడంపై అనేక అనుమానాలు వస్తున్నాయి. కానీ, వ్యక్తిగత కారణాలతోనే అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రోహిత్ భార్య రితిక ప్రస్తుతం గర్భంతో ఉందని.. నవంబరులో డెలివరీ కానుందని సమాచారం. ఆ సమయంలో భార్య దగ్గర ఉండేందుకే రోహిత్ ఆస్ట్రేలియా సిరీస్ ప్రారంభ మ్యాచ్ లకు దూరంగా ఉండనున్నాడట. ఇక భార్య డెలివరీ తర్వాత రోహిత్ ఆస్ట్రేలియా ప్రయాణం అవుతాడని చెబుతున్నారు. రోహిత్-రితికాలది ప్రేమ వివాహం. వీరికి ఇప్పటికే ఒక పాప ఉంది. కాగా, 2020 నాటి ఆస్ట్రేలియా టూర్ లోనూ కోహ్లి ఇలానే మొదటి మ్యాచ్ ఆడి స్వదేశం వచ్చేశాడు. నాడు కోహ్లి భార్య, నటి అనుష్క శర్మ తొలి సంతానానికి జన్మనిచ్చింది. తొలిసారి తండ్రి కాబోతున్న ఆనందాన్ని ఆస్వా దిం చేందుకు కోహ్లి జట్టును వీడాడు. ఈ ఏడాది ప్రారం భంలో అనుష్క రెండో సంతానానికి జన్మనివ్వబోతున్న సమయంలోనూ ఇంగ్లండ్ తో జరిగిన టెస్టు సిరీస్ కు దూరంగా ఉన్నాడు కోహ్లి. ఇప్పుడు రోహిత్ కూడా ఆస్ట్రేలియాతో సిరీస్ తొలి మ్యాచ్ లకు అందుబాటులో ఉండడం లేదు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- కెరీర్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- క్రీడావాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmangarivedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiamma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com